Follow: @ANNTELUGU
10-06-2025
ANN తెలుగు
# మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 188 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## రేవంత్ దెబ్బ అదుర్స్!

### కేసీఆర్‌కు ఇక నిద్ర లేని రాత్రులే !!

"తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరింది.బానిసత్వపు సంకెళ్లు బద్ధలయ్యాయి. ఇక తెలంగాణ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజిక న్యాయం,సమాన అభివృద్ధితో తెలంగాణ ఉజ్వలంగా వెలుగుతుంది.పేదల మొఖాలలో వెలుగులు వెల్లివిరుస్తాయి.హక్కుల రెక్కలు విచ్చుకుంటాయి.నా తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుతాయి.ఇది మీ అన్న ఇస్తున్న మాట"అని రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 7 న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేaసిన వేళ అన్నారు.దానికి అనుగుణంగానే 'సామాజిక న్యాయం,అందరికీ సమాన ఫలాలు'అనే దిశగా రేవంత్ అడుగులు పడుతున్నవి.ఈ వైఖరి సొంత పార్టీలోనూ అసంతృప్తికి,అలజడికి కారణమవుతుందని ముఖ్యమంత్రికి తెలియనిది కాదు.అయినా ఆయన మొండిగానే వెళుతున్నారు.రాజకీయాల్లో విజయం సాధించడానికి కొంత మొండితనం,ఎడతెగని పట్టుదల,కఠోర పరిశ్రమ ఉండవలసిందే.పర్యవసానాల గురించి ఆలోచిస్తూ నిర్ణయాలు వాయిదా వేసే రాజకీయ నాయకుల సక్సెస్ కు సంబంధించిన 'స్ట్రయికింగ్ రేటు' చాలా తక్కువ.మంచో చెడో,పార్టీ అధిష్టానం చెప్పింది చెప్పినట్టు అమలు చేయడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యంగా రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

సీనియర్ జర్నలిస్ట్ ఎస్కె జకీర్ విశ్లేషణ 4లో

టాప్ న్యూస్

## అవును.. ఈటల చెప్పింది నిజమే!

- కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం కాదు
- మంత్రివర్గం సమిష్టిగా తీసుకున్న నిర్ణయమే
- కేసీఆర్ ను కమిషన్ కొత్తగా అడిగేందుకు ఏమీ ఉండదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్



02

## భారత్‌లోకి అమెరికన్ పిజ్జా దిగ్గజం లిటిల్ సీజర్స్

- ఈ జూన్‌లో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో తొలి అవుట్‌లెట్ ప్రారంభం
- స్థానిక రుచులకు అనుగుణంగా ప్రత్యేక మెనూ

Little Caesars

02

## కుర్చీ కోసమే రేవంత్ ఢిల్లీ టూర్

- రాహుల్ దగ్గర పదవి తాకట్టు పెట్టారు
- ఆయనను కలిసేందుకు 54 సార్లు వెళ్తారా?
- తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు



03



## మందగించిన రుతుపవనాలు!

- ముఖం చాటేసిన వానలు
- సీజన్ తొలివారంలోనే లోటు వర్షపాతం
- అక్కడక్కడా చెదురుమదురు జల్లులు పడుతున్నా జాడలేని భారీ వర్షాలు

వివరాలు 3లో



## కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు

- ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి
- అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు
- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు
- ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

వివరాలు 3లో



## తులం బంగారం ఏది?

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది
- మహిళలకు రూ. 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫైర్


వివరాలు 2లో



## ఓఎంసీ కేసులో దోషుల పిటిషన్లపై హైకోర్టు విచారణ

- మంగళవారానికి విచారణ వాయిదా

వివరాలు 2లో



# కాంగ్రెస్‌లో పదవుల బోనాంజా

### టీపీసీసీ కార్యవర్గానికి ఆమోదం

27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధానకార్యదర్శులు

68 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే

కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ సామాజిక న్యాయం

కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

మంత్రుల శాఖలు, టీపీసీసీ కార్యవర్గంపై చర్చలు

02

"తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటనలో పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తున్నాయి. ఈ పర్యటనలో భాగంగా ఎఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మంత్రులకు శాఖల కేటాయింపు, టీపీసీసీ కార్యవర్గ ఏర్పాటు, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీ, రాష్ట్ర కేబినెట్ విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

- మహా, హైదరాబాద్

## శాఖలపై ఉత్కంఠ

- నేడు ఖర్గేతో సీఎం భేటీ
- కీలక మంత్రుల శాఖల్లో కదలికలు

02

# ఆ నిర్ణయాలు ఇంజనీర్లవే

### సీడబ్ల్యూసీ సూచన మేరకే నిర్మాణాలు.. ప్రభుత్వానికి సంబంధం లేదు

నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకున్నాం

జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలకు మాజీమంత్రి హరీష్ రావు సమాధానాలు

విచారణ అనంతరం కేసీఆర్‌తో భేటీ



**హైదరాబాద్, మహా :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకల ఆరోపణలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు సోమవారం హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించారు.

**లొకేషన్ల మార్పుపై కమిషన్ ప్రశ్నలు..**

**హరీశ్ సమాధానాలు..**

**కమిషన్:** అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ లు ఎవరు మార్చారు?

**హరీశ్:** అది ఇంజనీర్ల నిర్ణయం.. ప్రభుత్వానికేం సంబంధం

**కమిషన్:** బ్యారేజీల్లో నీళ్లు నింపమని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందా?

**హరీశ్:** ప్రభుత్వం నుంచి ఎవరూ ఆ నిర్ణయం తీసుకోలేదు. అది అధికారుల డెసిషన్.


మిగతా 2లో

## 26 నుంచి బోనాలు

- హైదరాబాద్ సికింద్రాబాద్ బోనాల పండుగ
- గోల్కొండ మహంకాళి ఆలయం నుంచి స్టార్ట్
- రూ.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



03



# ప్రభాకర్ రావు ప్రకంపనలు

### విచారణకు హాజరైన ఎస్ఐబీ మాజీ చీఫ్

దాదాపు 8 గంటల పాటు విచారించిన సిట్ అధికారులు

ఎంత మంది ఫోన్లు ట్యాప్ చేశారు, హార్డ్‌డిస్క్‌లను ఎవరు ధ్వంసం చేశారన్న కోణంలో ఇన్వెస్టిగేషన్

సిట్ ప్రశ్నలకు సమాధానాలు దాటవేసిన ప్రభాకర్ రావు

ఈ నెల 11 న మళ్లీ విచారణకు రావాలని ఆదేశాలు

03

# కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికింది

### మహాలక్ష్మి స్కీమ్‌తో ఆర్టీసీ లాభాల బాట

- మహిళలకు రూ. 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశాం
- మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 6,088 కోట్లు చెల్లించాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

**మహా:** రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లను జారీ చేసినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి

మిగతా 2లో



## ప్రభాకర్ రావు ఓ నీచుడు

### ప్లాన్ ప్రకారమే విచారణకు వచ్చిండు

- కేసీఆర్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ తో లొంగిపోయిండు
- ఎవరి ఆదేశం మేరకు ట్యాప్ చేశారో బయట పెట్టాలి
- ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



వివరాలు 3లో

# ఆ నిర్ణయాలు ఇంజనీర్లవే

**సీడబ్ల్యూసీ సూచన మేరకే నిర్మాణాలు.. ప్రభుత్వానికి సంబంధం లేదు**

నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకున్నాం

జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలకు మాజీమంత్రి హరీష్ రావు సమాధానాలు

విచారణ అనంతరం కేసీఆర్‌తో భేటీ



(మొదటిపేజీ తరువాయి)

**కమిషన్:** అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు 2016లోనే ఒప్పందం జరిగినా.. 2018 లో భూసేకరణను ఆపేసి ఫ్లడ్ బ్యాంక్, డ్రైనేజీ ఛానల్స్ నిర్మించాలనుకోవడం తప్పుడు ప్లానింగ్ కాదా?
**హరీశ్:** ప్రభుత్వానికి సంబంధం లేదు.. అది ఇంజనీర్ల నిర్ణయం
**కమిషన్:** కాళేశ్వరం కార్పొరేషన్ ను ఏ పర్పస్ లో ఏర్పాటు చేశారు?
**హరీశ్:** పెద్ద ప్రాజెక్టులు కట్టడానికి సరిపడా నిధులు లేవు.. రుణ సమీకరణ కోసం ఏర్పాటు చేశాం. కార్పొరేషన్ రుణ చెల్లింపులకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చింది. సరిపడా బడ్జెట్ కూడా కేటాయించాం.
**కమిషన్:** సబ్ కమిటీ ఏర్పాటు ఎందుకు చేశారు.. ఉద్దేశం ఏమిటి?
**హరీశ్:** రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసింది.. అందులో నేను, తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ ఉన్నం
**కమిషన్:** మేడిగడ్డ ఎవరు ప్లాన్ చేశారు..
**హరీశ్:** సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి తుమ్మిడిహెట్టి వద్ద నుంచి మేడిగడ్డ కు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని సీడబ్ల్యూసీ చెప్పింది. అందుకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం
**కమిషన్:** అన్నారం, సుందిళ్ల నిర్మాణం ఎవరి నిర్ణయం
**హరీశ్:** వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం
**కమిషన్:** అన్నారం సుందిళ్ల లొకేషన్ మార్చడంపై ఏమైనా చర్యలు తీసుకున్నారా?
**హరీశ్:** లొకేషన్ మార్పు అంశం పూర్తిగా టెక్నికల్. ఆ నివేదికల ఆధారంగా లొకేషన్స్ మారాయి. బ్యారేజీలు, ప్రాజెక్టుల లొకేషన్స్ మారడం ఇప్పుడు కొత్తేమీ కాదు. గతంలో నాగార్జున సాగర్, కాంతనపల్లి లాంటి ప్రాజెక్టులు లొకేషనులు మారాయి. ఏలేశ్వరం దగ్గర కట్టాలనుకున్న నాగార్జున సాగర్ నందికొండకు మారింది
**కమిషన్:** ప్రాజెక్టుల లొకేషన్లో మార్చే అధికారం హై పవర్ కమిటీకి అధికారం ఉందా?
**హరీశ్:** అప్పటి ప్రభుత్వం హై పవర్ కమిటీకి అన్ని అధికారాలు ఇచ్చింది.
**కమిషన్:** మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్ గా నీళ్లు ఇవ్వొచ్చు ఎక్స్పర్ట్ కమిటీ చెప్పిందా?
**హరీశ్:** డైరెక్ట్ గా నీళ్లు ఇవ్వడం సాధ్యం కాదని ఎక్స్పర్ట్ కమిటీ చెప్పింది.

**కార్పొరేషన్ ఏర్పాటుపై ప్రశ్నలు**

**కమిషన్:** కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణం ఏంటి?
**హరీశ్:** రుణాల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం
**కమిషన్:** కార్పొరేషన్ ద్వారా తీసుకున్న లోన్స్ రీపేమెంట్స్ ఎలా చేయాలనుకున్నారు.
**హరీశ్:** నీళ్లను అమ్మి లోన్లను రీ పేమెంట్ చేయాలి అనుకున్నాం.
**కమిషన్:** కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ జనరేట్ అయిందా? అయితే ఇంత చేశారు?
**హరీశ్:** కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు డిలే అయింది. మెదక్ లో కోకా కోలా కంపెనీ లాంటి సంస్థలు వచ్చాయి.

**బ్యారేజీలపై ప్రశ్నలివే..**

**కమిషన్:** బ్యారేజీలలో నీళ్లను స్టోరేజ్ చేశారా?
**హరీశ్:** టెక్నికల్ అంశాలు మా దృష్టిలో ఉండవు
**కమిషన్:** కాళేశ్వరం ద్వారా ఎన్ని నీళ్ల స్టోరేజీ చేశారు
**హరీశ్:** రిజర్వాయర్ల ద్వారా 141 టీఎంసీలు స్టోరేజ్ చేశాం
**కమిషన్:** బ్యారేజీలలో ఫుల్ లెవెల్ ట్యాంక్ వరకు నీళ్లను స్టోర్ చేశారా ?
**హరీశ్:** టెక్నికల్ అంశాలు అధికారులు మాత్రమే చూసుకుంటారు.
**కమిషన్:** బ్యారేజీలలో నీళ్లను నింపమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందా?
**హరీశ్:** బ్యారేజీలలో నీళ్లను నింపమని ఎవరూ ఆదేశించలేదు

**కేసీఆర్ తో భేటీ**

మాజీమంత్రి హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా కేసీఆర్ వద్దకు వెళ్లి కమిషన్ వేసిన ప్రశ్నలు, జరిగిన తీరును వివరించారు. ఈనెల 11న కేసీఆర్ విచారణకు హాజరుకావాల్సి ఉన్న నేపథ్యంలో తదుపరి వ్యూహంపై కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు.

# అవును.. ఈటల చెప్పింది నిజమే!

## కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం కాదు

- మంత్రివర్గం సమిష్టిగా తీసుకున్న నిర్ణయమే
- కేసీఆర్ ను కమిషన్ కొత్తగా అడిగేందుకు ఏమీ ఉండదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్



**మహా:** కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒకే ఎజెండాతో కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను బదనాం చేయాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం కాదు, అప్పటి మంత్రివర్గం సమిష్టిగా తీసుకున్న నిర్ణయమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, హరీష్‌రావు కూడా స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్ట్ అనేది ప్రభుత్వ విధానపర నిర్ణయం, ఆచరణ బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటుందని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం నిర్మాణం పూర్తిగా పారదర్శకంగా జరిగింది. దాచాల్సిందేమీ లేదని అన్నారు. హరీశ్ రావు చేసిన ప్రజెంటేషన్ చూస్తే, కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యత, ప్రయోజనాలు స్పష్టంగా తెలుస్తాయని పేర్కొన్నారు.

**నోటీసులతో వేధిస్తున్నారు..**

అరటిపండు వొలిచినట్టు హరీశ్ రావు వివరించారని అన్నారు. 45 లక్షల ఎకరాలకు నీరు అందించే కాళేశ్వరం వంటి ప్రాజెక్టు మరో దేశంలో నిర్మించి ఉంటే, ఆ నాయకుడి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది. అయితే మన దేశంలో మాత్రం రాజకీయ కుయుక్తులు, కుట్రలకు పావుగా మారిందని విమర్శించారు. "బీజేపీ, కాంగ్రెస్ ఒకే ఎజెండాతో కేసీఆర్‌ను బదనాం చేయాలని చూస్తున్నాయి. దున్నపోతు ఈనిందంటే దుడ్డేను కట్టేయమన్నట్టుగా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. నోటీసులతో వేధిస్తున్నారు" అని మండిపడ్డారు.

**తాటాకు చప్పళ్లకు భయపడం..**

మేము ఇప్పటికే ఈ అంశంలో చెప్పాల్సినదంతా స్పష్టంగా చెప్పేశాం. కమిషన్ ముందు హరీశ్ రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ కమిషన్ కొత్తగా అడిగేందుకు ఏమీ ఉండదు. మేము చెప్పాల్సింది అంతా ఇప్పటికే వివరంగా చెప్పేశాం" అని కేటీఆర్ అన్నారు. భాక్రా నంగల్, నాగార్జున సాగర్, నర్మద, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టులకు దశాబ్దాల పాటు పట్టింది, కానీ కేసీఆర్ నాలుగేళ్లలోనే కాళేశ్వరం పూర్తిచేశారు. ఇది సాధారణ విషయం కాదు" అని పేర్కొన్నారు. బీజేపీ-కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంతటి భారీ ప్రాజెక్టును నిర్మించినందుకు బదులుగా ఇప్పుడు కుట్రలు చేస్తున్నాయి అని ఆరోపించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసే విధ్వంసకర పాలన కాంగ్రెస్ చేస్తున్నది. 420 హామీలు ఇచ్చి మోసం చేశారు. తాటాకు చప్పుళ్లకు భయపడే నాయకులు బీఆర్ఎస్‌లో లేరు అని తీవ్రంగా విమర్శించారు.

# శాఖలపై ఉత్కంఠ

**నేడు ఖర్గేతో సీఎం భేటీ**

**కీలక మంత్రుల శాఖల్లో కదలికలు**

**హైదరాబాద్, మహా:**

మంత్రుల శాఖల్లో కదలికలపై చర్చ జరుగుతోంది. పలువురు సీనియర్ మంత్రులు శాఖల మార్పు కోరుకుంటున్నట్లు ప్రచారముంది. అయితే పెద్దగా సంచలనాలు లేకుండా సీఎం వద్ద ఉన్న శాఖలో, మంత్రులు.. రెండు మూడు శాఖల్లో భారంగా భావిస్తున్న వాటిని తప్పించి కొత్త మంత్రులకు అప్పగించే అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాఖల కేటాయింపులోనూ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. వివేక్ కు విద్య లేదా కార్మిక శాఖ దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. వాకిటి శ్రీహరికి కీలక శాఖ దక్కుతుందా లేక గతంలో మత్స్య, పశుసంర్ధక శాఖలు కేటాయిస్తారా అన్న దానిపై చర్చలు జరుగుతున్నాయి. కీలక మంత్రుల శాఖల్లో కదలికలు ఉంటే.. కొత్త మంత్రులకు కూడా ప్రాధాన్య శాఖలు దక్కవచ్చని భావిస్తున్నారు. అడ్లూరి లక్ష్మణ్ కు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ దక్కే అవకాశాలున్నాయని ప్రచారముంది. హోం శాఖ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు దక్కవచ్చని, ఆర్థికశాఖ మరొకరికి కేటాయించవచ్చని కూడా ప్రచారం జరిగింది. అయితే హోం, మునిసిపల్ శాఖలు సీఎం వద్దే ఉంటాయని, అవి మరొకరికి ఇచ్చే అవకాశాలు ఏ మాత్రం లేవన్న చర్చ కూడా జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గేను కలిసిన తర్వాత శాఖల కేటాయింపుపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

# తులం బంగారం ఏది?

**హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది**

మహిళలకు రూ. 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తాం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫైర్



**మహా:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి రామాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వేములవాడ రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆలయాల ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజన్న కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో అన్ని గ్రామాల్లో చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ రూ 2.వేల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మహిళలకు ఇస్తానన్న రూ. 2500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కల్యాణలక్ష్మిలో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో పదవుల బొనాంజా

## టీపీసీసీ కార్యవర్గానికి ఆమోదం


27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధానకార్యదర్శులు

68 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకే

కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ సామాజిక న్యాయం

కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

మంత్రుల శాఖలు, టీపీసీసీ కార్యవర్గంపై చర్చలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటనలో పెండింగ్ అంశాలు కొలిక్కి వస్తున్నాయి. ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మంత్రులకు శాఖల కేటాయింపు, టీపీసీసీ కార్యవర్గ ఏర్పాటు, కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీ, రాష్ట్ర కేబినెట్ విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. వేణుగోపాల్ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికలకు సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యవర్గానికి ఆమోద ముద్ర లభించింది.

**27మంది ఉపాధ్యక్షులు.. 69మంది ప్రధానకార్యదర్శులు**

ఉపాధ్యక్షులుగా సీనియర్ నేతలకు అవకాశాలు లభించాయి. 20 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ తో, చిత్తశుద్ధితో, అంకిత భావంతో పని చేస్తున్న అనేక.మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులకు టీపీసీసీ ఆఫీస్ బేరర్లు గా అవకాశాలు దక్కాయి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ తో ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ లో పని చేసిన అనేక మంది కాంగ్రెస్ నాయకులకు స్థానం దక్కడంతో కాంగ్రెస్ పార్టీ లో ఉత్సాహం కనబడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ముద్ర టీంపై స్పష్టంగా కనబడుతోంది. సీనియర్ నేతలతో పాటు కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలకు కూడా సామాజిక సమతూకంతో పదవులు పంపిణీచేశారు. మహిళలకు కూడా ఈ దఫా పెద్దపీట వేశారు.

**రఘువీర్, నాయిని, బల్మూరిలకు ఉపాధ్యక్ష పదవులు**

టీ పీసీసీ కార్యవర్గంలో 27 మందికి ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించారు. ఇందులో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య లతో పాటు గాంధీభవన్ లో క్రియాశీలకంగా పనిచేసే సీనియర్ నాయకుడు టీ కుమార్ రావు, పాలకుర్తి సీనియర్ కాంగ్రెస్ నేత హనుమాండ్ల ఝన్సీ రెడ్డి , మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , గాలి అనిల్ కుమార్ , కోమటి రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి, బండి రమేశ్, ఆత్రం సుగుణ, కొండ్రు పుష్పలీల, చిట్ల సత్యనారాయణ, జగదీశ్వర్ రావు తదితరులకు అవకాశం కల్పించారు. ఇక జనరల్ సెక్రటరీల లో ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, సీహెచ్ పర్ణికారెడ్డి, డాక్టర్ మట్టా రాగమయి లకు స్థానం లభించింది. దీంతో పాటు కత్తి వెంకటస్వామీ, వార్ రూమ్ ఇన్ చార్జీ సంతోష్ కుమార్ రుద్ర, ఓయూ జేఏసీ నేతలు దుర్గం భాస్కర్, చనగాని దయాకర్, గజ్జెల కాంతం, నరేష్ జాదవ్ తదితరులకు ఛాన్స్ లభించింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులలో సామాజిక న్యాయానికి, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నది. 27 మంది ఉపాధ్యక్షుల లో బీసీ లకు 8, ఎస్సీలకు 5, ఎస్టీ లకు 2, ముస్లింలకు 3 పదవులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఓవరల్ గా 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక 69 ప్రధాన కార్యదర్శి పదవులలో బీసీ లకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇవ్వగా, 68 శాతం ఆయా వర్గాలకు ఇచ్చినట్లు టీపీసీసీ స్పష్టం చేసింది.

**వర్కింగ్ ప్రెసిడెంట్లు కూడా..**

రెండు, మూడు రోజుల్లో వర్కింగ్ ప్రెసిడెంట్లు, ప్రచార కమిటీ ఛైర్మన్, డిసిసిలు కూడా రానున్నాయి. వారం రోజుల్లో కమిటీలన్నీ పూర్తిచేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని పార్టీ డిసైడ్ అయింది. స్థానిక ఎన్నికలకు వెళ్ళేందుకు పార్టీ రెడీ అంటోంది.

# కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికింది



(మొదటిపేజీ తరువాయి)

చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణాన్ని కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని అన్నారు. పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టీసీలో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసిందనీ, లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని అన్నారు.

**ఆర్టీసీకి నేరుగా జమ..**

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరైనాయని వాటిలో సోమవారం 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర రాజధాని, ఔటర్ రింగ్ రోడ్ లోపల, హైదరాబాద్ అనే మహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

Little Caesars

## భారత్‌లోకి అమెరికన్ పిజ్జా దిగ్గజం లిటిల్ సీజర్స్

- ఈ జూన్‌లో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో తొలి అవుట్‌లెట్ ప్రారంభం
- స్థానిక రుచులకు అనుగుణంగా ప్రత్యేక మెనూ

**మహా:** ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అమెరికన్ పిజ్జా సంస్థ 'లిటిల్ సీజర్స్' భారత మార్కెట్లోకి ప్రవేశించడానికి సిద్ధమైంది. ఈ ఏడాది జూన్ నెలలో దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ ఎన్‌సీఆర్)లో తమ మొట్టమొదటి అవుట్‌లెట్‌ను ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రవేశంతో లిటిల్ సీజర్స్ ప్రపంచవ్యాప్తంగా 30 దేశాలలో తమ కార్యకలాపాలను విస్తరించినట్లవుతుంది. 'హాట్ ఎన్‌రెడీ' పిజ్జాలకు పేరుగాంచిన ఈ ఫాస్ట్‌ఫుడ్ చైన్, రాబోయే నెలల్లో భారతదేశవ్యాప్తంగా మరిన్ని నగరాల్లో తమ శాఖలను విస్తరించాలని యోచిస్తోంది. భారతదేశంలో తమ ప్రస్థానం ప్రారంభించడంపై 'లిటిల్ సీజర్స్' గ్లోబల్ రిటైల్ ప్రెసిడెంట్ పౌలా విస్సింగ్ మాట్లాడుతూ, ఇది తమ సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయి అని అభివర్ణించారు. "భారతీయ వినియోగదారుల మనసు గెలుచుకోగలదని మేం విశ్వసించే ఒక ప్రత్యేకమైన మెనూను పరిచయం చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని ఆమె తెలిపారు. భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందించే మెనూలో, సంస్థ ప్రామాణిక పిజ్జాలతో పాటు స్థానిక రుచులకు ప్రాధాన్యతనిచ్చే వంటకాలను కూడా చేర్చనున్నారు. భారత్‌లో 'లిటిల్ సీజర్స్' కార్యకలాపాలకు 'హార్నెసింగ్ హార్వెస్ట్' సంస్థ ఫ్రాంచైజీగా వ్యవహరించనుంది.



# కుర్చీ కోసమే రేవంత్ ఢిల్లీ టూర్

- రాహుల్ దగ్గర పదవి తాకట్టు పెట్టారు
- ఆయనను కలిసేందుకు 54 సార్లు వెళ్తారా?
- తెలంగాణ నుంచి ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

**మహా:** బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని వ్యాఖ్యానించారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు.

**ఢిల్లీకి మూటలు మోస్తున్నారు..**

'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారు' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

# కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు

## ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి

అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు: అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**మహా:** అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**నవంబర్ లోపు పూర్తి చేయాలి..**

మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలుదివ్యాంగులువయోధిక మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ప్లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ప్లాంట్ల పనులు ప్రారంభించాలి' అని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తామని' వెల్లడించారు.

**విద్యార్థులందరికి యూనిఫామ్స్..**

గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవని మంత్రి అన్నారు. 'అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు, ప్లే స్కూల్లకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. 'అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల దృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు దృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.



# ప్రభాకర్ రావు ప్రకంపనలు

## విచారణకు హాజరైన ఎస్ఐబీ మాజీ చీఫ్

- దాదాపు 8 గంటల పాటు విచారించిన సిట్ అధికారులు
- ఎంత మంది ఫోన్లు ట్యాప్ చేశారు, హార్డ్‌డిస్క్‌లను ఎవరు ధ్వంసం చేశారన్న కోణంలో ఇన్వెస్టిగేషన్
- సిట్ ప్రశ్నలకు సమాధానాలు దాటవేసిన ప్రభాకర్ రావు
- ఈ నెల 11న మళ్లీ విచారణకు రావాలని ఆదేశాలు

**మహా:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగింది. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు విచారించారు. ప్రభాకర్ రావుపై డీసీపీ విజయ్, ఏసీపీ వెంకటగిరి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ఆయన ముందు ఉంచి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తొలి రోజు విచారణ ముగియగా.. జూన్ 11న మరోసారి విచారణకు రావాలని ప్రభాకర్ రావుకు సిట్ అధికారులు సూచించారు. విచారణకి ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండాలని చెప్పారు.

**అధికారులు అడిగిన ప్రశ్నలు..**

జూన్ 11వ తేదీన వాడిన రెండు సెల్ ఫోన్లు తీసుకొని రావాలని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ఆదేశించారు. గత సాధారణ ఎన్నికల తో పాటు ఉప ఎన్నికల సమయంలో వాడిన సెల్ ఫోన్లు ఇవ్వాలని కోరారు. రెండు సెల్ ఫోన్లతో పాటు ప్రభాకర్ రావు వాడిన లాప్ టాప్, మ్యాక్ బుక్ తీసుకురావాలని చెప్పారు. 8 గంటల పైగా ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. ఇవాళ జరిగిన విచారణలో ప్రణీతరావుతో పాటు ఎస్ఐబీ చీఫ్‌గా కార్యకలాపాలపై విచారణ జరిగింది. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్‌ల ధ్వంసంతో పాటు డేటా మాయంపై ప్రశ్నలు కురిపించారు. కొన్ని దశాబ్దాలుగా స్టోర్ చేసిన ఉగ్రవాద, తీవ్రవాద సమాచార మాయంపై ఆరా తీశారు. ప్రణీత్ రావుకి హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయమని చెప్పిన వారెవరు?, పాత హార్డ్ డిస్క్‌లు తీసి కొత్తవి పెట్టమని చెప్పిన వారు ఎవరు? అంటూ విచారణ ప్రశ్నలు కురిపించారు.

**పాస్‌పోర్టు రద్దు..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టడమే లక్ష్యంగా సిట్ అధికారులు విచారణ చేస్తున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు.ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకోగా.. విచారణకు హాజరు అయ్యారు.



## ఓఎంసీ కేసులో దోషుల పిటిషన్లపై హైకోర్టు విచారణ

- మంగళవారానికి విచారణ వాయిదా

**మహా :** ఓబులాపురం మైనింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఓఎంసీ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దోషులు గాలి జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ కోర్టు తీర్పు యాంత్రికంగా ఉందని అందులో పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే సీబీఐ కోర్టు తీర్పు వెలువరించిందని చెప్పారు. కేసు విచారణ సందర్భంలో గాలి జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మూడున్నరేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించినట్లు వారి తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. నేరాలకు పాల్పడినందుకే సీబీఐ కోర్టు శిక్ష విధించిందని సీబీఐ తరపు న్యాయవాది చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## మందగించిన రుతుపవనాలు!

- ముఖం చాటేసిన వానలు
- సీజన్ తొలివారంలోనే లోటు వర్షపాతం
- అక్కడక్కడా చెదురుమదురు జల్లులు పడుతున్నా జాడలేని భారీ వర్షాలు

**మహా**: నైరుతి రుతుపవనాలు చిన్న విరామం తీసుకున్నాయి. రుతుపవనాల గమనం మందగించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు ముఖం చాటేశాయి. ఈ ఏడాది రుతుపవనాలు నిర్దిష్ట సమయం కంటే ముందుగానే రాష్ట్రంలో ప్రవేశించినప్పటికీ .. ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. నాలుగు రోజులుగా నైరుతి రుతుపవనాల్లో ఎలాంటి కదలిక లేదని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 13 తర్వాత కొద్దిగా మార్పు వచ్చే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. జూలై మొదటి వారం నుంచి వర్షాలు స్థిరంగా ఉండే అవకాశముందని అంచనా వేస్తున్నారు. కాగా, సీజన్ మొదటివారంలో రాష్ట్రంలో 79 మి.మీ లోటు వర్షపాతం నమోదైంది.

**మళ్లీ యాక్టివ్ కావాలంటే..**

మరో వారంపాటు నైరుతి రుతుపవనాల పురోగమనం కష్టమేనని వాతావరణశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఇదేమీ అనూహ్యమైన పరిణామం కాదని, రుతుపవనాలు విస్తరించేటప్పుడు మధ్యలో కొన్నిరోజుల విరామం సాధారణమేనని తెలిపారు. ఈనెల 14 తర్వాత తొలకరి విస్తరించడం మొదలయ్యే అవకాశముందని చెప్పారు. నైరుతి రుతుపవనాలు విరామం తీసుకోవడంతో రాష్ట్రంలో సాధారణం కంటే రెండు మూడు డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. మరో వారంపాటు ఇదే పరిస్థితి కొనసాగుందని ఐఎండీ అధికారులు స్పష్టం చేశారు.రుతుపవనాలు మళ్లీ యాక్టివ్ కావాలంటే అరేబియాలో గానీ, బంగాళాఖాతంలో గానీ అల్పపీడనంగానీ లేదా వాయుగండం లాంటి సిస్టమ్ డెవలప్ కావాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం అలాంటి అవకాశాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. మరో నాలుగైదు రోజుల్లో రెండువైపులా సిస్టమ్ డెవలప్ అయ్యేందుకు అవకాశాలున్నాయని, అయితే, ఎంతవరకు అది సాధ్యమవుతుందో రెండు రోజుల్లో తేలుతుందని తెలిపారు.

రూ.10 లక్షల లంచం తీసుకుంటూ

## రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఐఏఎస్ అధికారి

**సదరు అధికారి ఇంట్లో సోదాలలో రూ. 47 లక్షల నగదు స్వాధీనం**

**మహా :** ఒడిశాలో ఒక యువ ఐఏఎస్ అధికారి లంచం తీసుకుంటూ విజిలెన్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. కలహండి జిల్లా ధర్మగఢ్ సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న 2021 బ్యాచ్‌కు చెందిన ధీమాన్ చక్మ ఒక వ్యాపారి నుంచి రూ. 10 లక్షలు లంచం తీసుకుంటున్న సమయంలో విజిలెన్స్ అధికారులు ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విజిలెన్స్ విభాగం అధికారుల కథనం ప్రకారం... ధీమాన్ చక్మ ఒక స్థానిక వ్యాపారిని ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటానని బెదిరించి, మొత్తం రూ. 20 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ వ్యాపారవేత్త ముందుగా రూ. 10 లక్షలు చెల్లించినప్పటికీ, ఆ తర్వాత విజిలెన్స్ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ధీమాన్ తన ప్రభుత్వ నివాసంలో వ్యాపారి నుంచి మిగిలిన రూ. 10 లక్షల లంచం తీసుకుని, ఆ డబ్బును టేబుల్ డ్రాయర్‌లో పెడుతుండగా విజిలెన్స్ అధికారులు ఆయనను పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన రూ. 10 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో ఆయన నివాసం నుంచి వివిధ డినామినేషన్లలో ఉన్న 26 కట్టల కరెన్సీ నోట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే విజిలెన్స్ అధికారులు ధీమాన్ అధికారిక నివాసంలో ఇంకా లోతుగా సోదాలు నిర్వహించగా, అదనంగా మరో రూ. 47 లక్షల నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ మొత్తంలో నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై అవినీతి నిరోధక చట్టం 2018, సెక్షన్ 7 కింద కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

# ప్రభాకర్ రావు ఓ నీచుడు

## ప్లాన్ ప్రకారమే విచారణకు వచ్చిండు

కేసీఆర్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ తో లొంగిపోయిండు

ఎవరి ఆదేశం మేరకు ట్యాప్ చేశారో బయట పెట్టాలి

ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

**మహా:** ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభాకర్ రావు మామూలోడు కాదని, భార్యాభర్తల సంభాషణలను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్ అని పేర్కొన్నారు. తమ లాంటి అనేక మంది కార్యకర్తల ఉసురు ప్రభాకర్ పోసుకున్నాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని.. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారన్నారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

**ప్లాన్ ప్రకారమే..**

ప్రభాకర్ రావు అనేక మంది కార్యకర్తల ఉసురు పోసుకున్నాడని అన్నారు. 'అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పైనే కాదు.. నాతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ఆయన. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమయ్యాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు. భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని ఆయన కల్పించారు'





అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏ ఒక్క అవినీతి కేసులో..**

ఎవరి ఆదేశం మేరకు ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు. 'ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు?, ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు, ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అనే విషయాలు తెలియాలి. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదు?. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలి. ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# 100 మంది చంద్రబాబులు వచ్చినా అడ్డుకుంటాం

- బనకచర్ల ప్రాజెక్టు ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టనివ్వం
- కాళేశ్వరం కమిషన్ ఎదుట హరీశ్ అన్ని అబద్ధాలు చెప్పారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన కామెంట్స్

**మహా:** బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టనివ్వమని స్పష్టం చేశారు. 100 మంది చంద్రబాబులు వచ్చినా ఈ ప్రాజెక్టును ముందు పోనివ్వబోమని స్పష్టం చేశారు. అవసరమైతే కోర్టుల్లో కొట్లాడతామని.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. సోమవారం ఆయన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేస్తున్నదని ఫైర్ అయ్యారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను సాధించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడు హరీశ్ రావు, కేటీఆర్ బనకచర్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. బనకచర్ల ప్రాజెక్టు



విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రాజెక్టును ముందుకు సాగనివ్వబోమని తెలిపారు. ఘోష్ కమిటీ ఎదుట హరీశ్ రావు అన్ని అబద్ధాలు చెబుతున్నాడని కోమటిరెడ్డి విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో శ్రీశైలం టన్నెల్ పూర్తిచేసి నీళ్లు అందిస్తామన్నారు. సొంత బిడ్డే కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని చెప్తున్నా.. కేసీఆర్ కు ఇంకా జ్ఞానోదయం కలగట్లేదని పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇండ్లు పూర్తి చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కలను నెరవేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## జీ ప్లస్ 3 విధానంలో ఇందిరమ్మ ఇళ్లు

**మహా :** గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు నగరాలు, పట్టణాల్లో జీ ప్లస్ 3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం స్థలాల అన్వేషణ ప్రారంభించింది. ఈ మేరకు 'గ్రేటర్' పరిధిలోని 16 మురికివాడల్లో గృహ నిర్మాణ శాఖ స్థలాలను గుర్తించింది. వీటిలో ఐఎస్ సదన్ సమీపంలోని సరళాదేవినగర్, దిల్‌సుఖ్‌నగర్‌లోని పిల్లి గుడిసె ప్రాంతాల్లో 'జీ+3' నిర్మాణాలకు ఎలాంటి సమస్యలేవని గుర్తించింది. పలుచోట్ల వివాదాలు, స్థానికంగా ఇబ్బందులు ఉన్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. కొన్నిచోట్ల కోర్టు కేసులున్నాయి. ఈ నేపథ్యంలో మిగతా 14 చోట్ల మరోసారి పూర్తిస్థాయిలో సర్వే చేయాలని నిర్ణయానికి వచ్చారు. రెవెన్యూ, గృహ నిర్మాణ, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి మరో సర్వేకు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్ పరిధిలో జీ ప్లస్ 3 విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే టౌన్ ప్లానింగ్ విభాగం నిబంధనలకు అనుగుణంగా బ్లాక్‌లను నిర్మించాలి. అందుకు తగిన విధంగా ఈ స్థలాలున్నాయా అనేది కూడా అధికారులు పరిశీలించనున్నారు. మురికివాడల్లో ఒక్కో బ్లాక్ నిర్మాణానికి కనీసం 500 గజాల స్థలం అవసరమని గృహ నిర్మాణ శాఖ యోచిస్తోంది. ఇందులో రోడ్డు, డ్రైనేజీ వంటి వాటికి 150 గజాల స్థలం కేటాయించాలి. ఒక్కో బ్లాక్‌లో 16 ఇందిరమ్మ ఇళ్లు ఉంటాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 84 వేల ఇళ్లను కేటాయించాలన్నది లక్ష్యం. ఇప్పటికే గుర్తించిన మురికివాడల్లో పరిమితంగానే స్థలాలు ఉండడంతో మరోసారి గ్రేటర్ పరిధిలోని మిగతా ప్రభుత్వ, మురికివాడల స్థలాలపై సర్వే చేయనున్నారు. అనంతరం గ్రేటర్ పరిధిలో మొత్తం ఎన్ని ప్రాంతాల్లో జీ ప్లస్3 బ్లాక్‌లు నిర్మించాలి, మొత్తం ఎన్ని ప్లాట్లు అందుబాటులోకి వస్తాయి, అనే విషయమై గృహనిర్మాణ శాఖ నిర్ణయం తీసుకోనుంది.

# 26 నుంచి బోనాలు

- హైదరాబాద్-సికింద్రాబాద్ బోనాల పండుగ
- గోల్కొండ మహంకాళి ఆలయం నుంచి స్టార్ట్
- రూ.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**మహా :** హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలు బోనాల పండుగకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు ప్రారంభమై నెలరోజుల పాటు జరగనున్నాయి. తొలుత గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తారు. హైదరాబాద్ లో 28 ప్రముఖ ఆలయాలు ఉండగా.వీటి పరిధిలో బోనాలు నిర్వహించనున్నారు. ఆయా ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు హాజరయ్యే అతిథుల వివరాలను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్లు లిస్ట్ అవుట్ చేశారు. అంతేకాకుండా, గతంలో జరిగిన పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. చలువ పందిళ్లు వేస్తున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. బోనం సమర్పణలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఇబ్బందులపై రివ్యూలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై అధికారులకు ఇప్పటికే మంత్రి కొండా సురేఖ, కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఒకటి రెండ్రోజుల్లో ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్టు తెలిసింది.

**బల్కంపేట ఎలమ్మ ఆలయంలో జులై 1న**

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జులై 1వ తేదీన బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే, 13, 14 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20, 21 తేదీల్లో లాల్ దర్వాజా సింహవాహినీ మహంకాళి ఆలయంలో, నాచారంలోని మహంకాళి సమేత మహంకాళేశ్వర ఆలయంలో బోనాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.

**ఏర్పాట్లకు 20 కోట్లు మంజూరు**

ఆషాఢ బోనాల ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆలయాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. గ్రేడ్లను బట్టి ఆలయాలకు దేవాదాయశాఖ ఫండ్ రిలీజ్ చేసింది. బోనాల వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



# మాదాపూర్‌లో వరద కట్టడికి చర్యలు

## వరద కాలువలను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**మహా :** మాదాపూర్‌లోని వరద ముప్పు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుందా లేదా.. ఎక్కడైనా ఆటంకాలున్నాయా అనే అంశాలను పరిశీలించారు. వర్షం పడితే నీట మునుగుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, జలమండలి అధికారులతో చర్చించారు. దుర్గం చెరువుకు ఎండాకాలంలో కూడా నీటి కొరత వుండదు కనుక.. వర్షాకాలంలో నీటి నిలువల స్థాయిని తగ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించారు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో ఎంత మొత్తంలో ఉంది.. ఔట్ ఫ్లో ఎంతనే అంశాలను చెరువు చుట్టూ తిరిగి పరిశీలించారు. చెరువులోపల తూములను, గేట్లను కూడా తిలకించారు. ఇందులో ఏ గేటు ఎత్తితే ఎంత నీరు వెళ్తుంది.. అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.


**త్వరలో దుర్గం చెరువుపై సమీక్ష**

దుర్గం చెరువులో నీటిమట్టం నిర్వహణపై ఇరిగేషన్, జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. వరద కాలువలను విస్తరించాల్సినవసరం ఉన్నా వర్షాకాలంలో అయినా కొంతమేర తగ్గిస్తే మాదాపూర్ ప్రాంతంలో వరద ముప్పు తగ్గించడానికి వీలవుతుందా అనే విషయమై ఇందులో చర్చించనున్నారు. అలాగే దుర్గం చెరువు దిగువ భాగంలో ఆక్రమణలతో పాటు వరద కాలువకు ఉన్న ఆటంకాలను కూడా పరిశీలించారు. అలాగే దుర్గం చెరువులో ఇనార్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై విచారించారు. అలాగే అక్కడ పార్కు చేసిన వాహనాలకు సంబంధించి వాకబు చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు వరద కాలువకు ఆటంకం లేకుండా ఎంత మొత్తం నీరు విడుదల చేసినా సాఫీగా మల్కం చెరువుకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

Z కేటగిరీ

# రేవంత్ దెబ్బ అదుర్స్!

## కేసీఆర్‌కు ఇక నిద్ర లేని రాత్రులే !!





- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

''తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరింది.బానిసత్వపు సంకెళ్లు బద్దలయ్యాయి.ఇక తెలంగాణ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజిక న్యాయం,సమాన అభివృద్ధితో తెలంగాణ ఉజ్వలంగా వెలుగుతుంది.పేదల మొఖాలలో వెలుగులు వెల్లివిరుస్తాయి. హక్కుల రెక్కలు విచ్చుకుంటాయి.నా తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుతాయి.ఇది మీ అన్న ఇస్తున్న మాట''అని రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 7 న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వేళ అన్నారు. దానికి అనుగుణంగానే 'సామాజిక న్యాయం,అందరికీ సమాన ఫలాలు'అనే దిశగా రేవంత్ అడుగులు పడుతున్నవి.ఈ వైఖరి సొంత పార్టీలోనూ అసంతృప్తికి,అలజడికి కారణమవుతుందని ముఖ్యమంత్రికి తెలియనిది కాదు.అయినా ఆయన మొండిగానే వెళుతున్నారు.రాజకీయాల్లో విజయం సాధించడానికి కొంత మొండితనం,ఎడతెగని పట్టుదల,కఠోర పరిశ్రమ ఉండవలసిందే.పర్యవసానాల గురించి ఆలోచిస్తూ నిర్ణయాలు వాయిదా వేసే రాజకీయ నాయకుల సక్సెస్ కు సంబంధించిన 'స్ట్రయికింగ్ రేటు' చాలా తక్కువ.మంచో చెడో,పార్టీ అధిష్టానం చెప్పింది చెప్పినట్టు అమలు చేయడమే తన ముందున్న ప్రధాన కర్తవ్యంగా రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

**రేవంత్ వ్యూహానికి కేసీఆర్ మైండ్ బ్లాంక్ అయి ఉంటుందని సీఎం మద్దతుదారు ఒకరు అన్నారు.బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంధించిన లేఖలోని ప్రశ్నలకు కేసీఆర్ ఇప్పటివరకు జవాబు చెప్పకపోవడమే ఆ పార్టీ పితృస్వామిక భావజాలం,ఫ్యూడల్ భావజాలానికి నిదర్శనమన్నది ఆయన వాదన.**

కాగా మంత్రి వర్గ విస్తరణలో అందరినీ సంతృప్తి పరచడం ఎవరికీ సాధ్యం కాదు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ పలువురు సీఎంలకు ఇవన్నీ అనుభవంలో ఉన్నవే.ఎక్కడిదాకో ఎందుకు?కేసీఆర్ ఇందుకు సజీవ ఉదాహరణ.1999 అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు మరలా అధికారంలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి దక్కనందుకు కేసీఆర్ తీవ్ర ఆగ్రహంతోనే 2001 లో వెలుపలికి వచ్చి 'తెలంగాణ జెండా' పట్టిన విషయం ప్రపంచానికి తెలిసిన సంగతే! జూన్ 9 న మంత్రివర్గ విస్తరణ అనంతరం,ఇంత కాలం మంత్రి పదవి కోసం ఆశగా ఎదురు చూసిన కొందరు సీనియర్లు అలకబూనారు.తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.పార్టీకి రాజీనామా చేస్తామని కూడా అల్టిమేటం జారీచేశారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకూ ఒకరిద్దరు అందుబాటులో లేకుండా పోయారు. కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉరుకులు పరుగులు పెట్టారు.మంత్రి పదవులు ఆశించి భంగపడిన వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారిని బుజ్జగించారు.సోషల్ ఇంజనీరింగ్ కు పెద్దపీట వేశామని, మంత్రివర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సమాన వాటా కల్పించామని ప్రభుత్వం భావిస్తున్నది.కొత్త మంత్రులుగా బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి,ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,ఎస్సీ మాదిగ వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రమాణం చేశారు.

**రెడ్డి నేతలు,సీనియర్ల ఒత్తిడి పెరిగిపోతున్నందున మంత్రివర్గంలోని ఆరు ఖాళీలకు గాను ఆశావహులు పెరిగిపోయారు. అన్ని సామాజిక వర్గాల నుంచి పలువురు పోటీ పడినా,రెడ్డి సామాజిక వర్గ నేతల వత్తిడి,పైరవీలు పార్టీ అధిష్టానానికి మొదటినుంచి పెద్ద తలనొప్పిగా మారింది.నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవి వస్తుందని ఆశించారు. మొదట్నుంచి వచ్చిన ఊహాగానాల్లోనూ వీరి పేర్లే ప్రముఖంగా వినిపించాయి.కానీ చివరకు అనూహ్యంగా కాంగ్రెస్ అధిష్టానం వారికి మొండి చేయి చూపింది.మహిళా కోటాలో మంత్రిపదవి కోసం ఎమ్మెల్సీ విజయశాంతి కూడా ప్రయత్నించారు. దీంతో వీరంతా తీవ్ర నిరాశకు గురవడం సహజమే.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలుపుకుని మంత్రి వర్గంలో నలుగురు రెడ్డి సామాజిక వర్గం నుంచి ఉన్నారు.ఒకరు కమ్మ,మరొకరు బ్రాహ్మణ,మరొకరు వెలమ సామాజిక వర్గం వారున్నారు.మొత్తం మీద ఓసీ నుంచి 7గురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కాంగ్రెస్ నుంచి 15 మంది ఎస్సీ ఎమ్మెల్యేలు ఉన్నారు.ఇప్పటికే భట్టి విక్రమార్క,దామోదర రాజ నరసింహ కేబినెట్ లో ఉన్నారు.వీరికితోడు ఇప్పుడు వివేక్, అడ్లూరి లక్ష్మణ్ చేరికతో వీరి సంఖ్య 4కు చేరింది.వీరిలో ఇద్దరు ఎస్సీ మాల,మరో ఇద్దరు మాదిగ సామాజికవర్గానికి చెందినవారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఏడుగురు బీసీ ఎమ్మెల్యేలు గెలవగా ప్రస్తుతం పాత వాళ్లు ఇద్దరు ,కొత్తగా ముదిరాజ్ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు దక్కడంతో బీసీ మంత్రుల సంఖ్య మూడుకు చేరింది.ఆదివాసీల సామాజిక వర్గానికి చెందిన సీతక్క ఒక్కరే ఎస్టీ సామాజిక వర్గం నుంచి మంత్రిగా కొనసాగుతున్నారు.లంబాడీలను సంతృప్తి పరచే విధంగా రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ గా అవకాశం లభించింది.మొత్తం మీద ఇప్పటికి మంత్రివర్గంలో 15 మంది వుండగా మరో ముగ్గురిని తీసుకునే అవకాశం వుంది.రెండో దఫా విస్తరణపై అసమ్మతివాదులు ఆశలు పెట్టుకున్నారు.మంత్రివర్గంలో చోటు విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించినట్లు అర్థమవుతోంది.బీసీ,ఎస్సీ వర్గాలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించి మరో మూడు ఖాళీలను అలాగే ఉంచింది.దీంతో అసంతృప్తులకు అవకాశం ఉందనే సంకేతాలు పంపించింది. మంత్రివర్గంలో రేవంత్ రెడ్డి 'సోషల్ ఇంజినీరింగ్' కు ప్రాధాన్యత ఇచ్చినట్లు భావించాలి.

**కాంగ్రెస్ పార్టీ 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో 64 సీట్లతో అధికారంలోకి వచ్చింది. బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో ఎమ్మెల్యేలు గెలిచారు.ఏడుగురు బీసీ,15 మంది ఎస్సీ,9 మంది ఎస్టీ ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు.ఈ విభాగాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని నెరవేర్చాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ మంత్రివర్గ విస్తరణలో వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకున్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలనే డిమాండ్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు కూడా ఈ సందర్భంలో చర్చకు దారితీశాయి. వెనుకబడిన,దళిత వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రేవంత్ సామాజిక సమతుల్యతను నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ ఎజెండాకు అనుగుణంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.**

సామాజిక వర్గాలు,సమూహాలు,ప్రజల మనస్తత్వాన్ని అర్థం చేసుకుని, వాటి ఆధారంగా రాజకీయ వ్యూహాలు రూపొందించడం ఏ రాజకీయ పార్టీ అయినా చెయ్యవలసిన పని.ప్రజలు,సామాజికవర్గాల మానోభావాలపై ప్రభావం చూపే విధానాలు రూపొందించడం పాలకవర్గాల బాధ్యత. ముఖ్యంగా ఎన్నికల సమయంలో,ప్రభుత్వం లేదా రాజకీయ పక్షాలు,సామాజిక సమూహాల ఆలోచనా విధానాన్ని దృష్టిలో పెట్టుకుని పాలసీలను రూపొందించడం,ప్రచార పద్దతులను తీర్చిదిద్దుతాయి.ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలసీలు రూపొందించవలసి ఉంటుంది.నూతన వర్గాల ఆకర్షణకు సాధ్యమవుతుంది.ప్రభుత్వానికి ప్రజల మద్దతు పెరుగుతుంది.ఒక వర్గాన్ని మించి మరొక వర్గాన్ని వెనుకపడకుండా చూడవలసి ఉంది.అన్ని వర్గాలు ముఖ్యంగా దళితులు,వెనుకబడిన తరగతుల ప్రజలకు రాజకీయ అధికారంలో సమాన వాటా లభించేలా చూడాలి.ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగానే పరిగణించడం, లేదా కొన్ని తాయిలాలు ఇచ్చి సంతృప్తి పరచడం తాత్కాలిక ఉపశమనమే.సుడిగాలి లాంటి ప్రచారాల మీద ఆధారపడకుండా దళితులు,బలహీనవర్గాలను అగ్రకులాల వారితో సమానంగా అన్ని అవకాశాలు కల్పించగలిగితేనే 'శాశ్వత మార్పు'గా భావించవచ్చు. ఇంకా చెప్పాలంటే దాన్నే 'గుణాత్మక మార్పు'గా నిర్వచిస్తాం.రాజకీయాల్లో 'సోషల్ ఇంజినీరింగ్' పెద్ద సవాలు.ప్రజల ఆలోచనా విధానాన్ని,అవసరాలను అర్థం చేసుకుని,రాజకీయ వ్యూహాలను రూపొందించడంలో ఉపయోగపడే గొప్ప సాధనం సోషల్ ఇంజనీరింగ్.ఈ వైఖరి సమాజాన్ని ముందుకు నడిపించడానికి మంచి మార్గం.కానీ ఆచరణలో ఇది అంత సులభం కాదు. ఇప్పటిదాకా సమాజాన్ని శాసిస్తూ వస్తున్న అగ్రవర్ణాలు అంత త్వరగా మెత్తబడవు.అంత అవలీలగా 'ఓటమి'ని ఒప్పుకోవు.

**కాంగ్రెస్ పార్టీకి 'రెడ్ల'పార్టీగా ఒక గుర్తింపు ఉన్నది.ఆ ముద్రను తొలగించుకోవడానికి రేవంత్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.సోషల్ ఇంజనీరింగ్ పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోంది.అయితే ఆ పార్టీకి దీనివల్ల ప్రతిఫలం లభిస్తుందా?అనే ప్రశ్న తలెత్తుతుంది.తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఇంజనీరింగ్‌పై పూర్తిగా దృష్టి సారించి రెండు ముఖ్యమైన బిల్లులను ఆమోదించిన సంగతి తెలిసిందే.విద్య,ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే బిల్లును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమోదించింది. అదొక చారిత్రాత్మక నిర్ణయం.షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణను ఆమోదిస్తూ బిల్లును ఆమోదించడాం ద్వారా మాదిగల దీర్ఘకాల డిమాండ్ నెరవేరింది.వివిధ కులాల మధ్య చీలికలు, కుల సంబంధిత అశాంతి, ఘర్షణల సుదీర్ఘ చరిత్రను మనం పరిశీలిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఖచ్చితంగా నమ్మశక్యం కాని ఘనతను సాధించింది.**

ముఖ్యమైన కుల సమూహాలైన బీసీలు మరియు ఎస్సీలకు సంబంధించిన రెండు బిల్లులను ఆమోదించడం ద్వారా,జనాభాలో సగానికి పైగా ఉన్న ఈ సమూహాల మద్దతును గెలుచుకోవడానికి కాంగ్రెస్ దృఢమైన చర్యలు తీసుకుంది.ఇది చాలా తెలివైన, దార్శనిక చర్య. ఎందుకంటే ఎన్నికల ప్రజాస్వామ్యంలో 'నెంబర్ గేమ్' కీలకం.దళితులు,బలహీనవర్గాలు,మైనారిటీలకు రాజకీయ అధికారంలో వాటా లేదా వారికి 'రాజ్యాధికారం' లభించడమన్నది ఆయా వర్గాలను ఆకట్టుకొని ఓట్లను సమీకరించగలగాలి.కాంగ్రెస్ ప్రభుత్వ సోషల్ ఇంజనీరింగ్ వ్యూహం పార్టీకి ప్రయోజనం చేకూర్చుతుందా? లేదా హాని చేస్తుందా?అనే ప్రశ్నలూ ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయకంగా షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు,బీసీలు,మైనారిటీలకు చెందిన పార్టీగా ఒక గుర్తింపు దేశవ్యాప్తంగా ఉన్నది.

ఈ మూడు వర్గాలు కాంగ్రెస్‌కు బలమైన మద్దతుదారులు.ఆ పార్టీకి ఎన్నో దశాబ్దాలుగా బలమైన ఓటు బ్యాంకులను ఏర్పరచాయి.మరోవైపు ఎపి రాష్ట్రం విభజన జరిగే నాటికి వెనుకబడిన కులాలు తెలుగుదేశం పార్టీ వెంట ఉన్నాయి.2014 తరువాత వారిలో ఎక్కువ మంది కేసీఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ వైపునకు మారారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కుల,మతపరమైన సమీకరణాలు మారాయి.అదివరకు కాంగ్రెస్ కు బలమైన మద్దతు స్థావరంగా ఉన్న మైనారిటీలు విడిపోయారు.మైనారిటీల ఓట్లలో కొంత భాగం మజ్లీస్ వైపు వెళ్లినా, గణనీయమైన మైనారిటీ ఓటర్లు కేసీఆర్ ను నమ్మారు.ఆయన 'సెక్యులర్' గా క్లయిమ్ చేస్తే మైనారిటీ వర్గాలన్నీ గట్టిగా నమ్మాయి.అలాగే సంక్షేమ కార్యక్రమాలతోనూ మైనారిటీలు,దళితులు,రైతులు,ఇతర వర్గాలనూ కేసీఆర్ హైజాక్ చేశారు.కేసీఆర్ 'రాజనీతి' కాంగ్రెస్ పార్టీకి భారీ దెబ్బ తగిలింది.

సాధారణంగా కష్ట సమయాల్లో కాంగ్రెస్‌కు అండగా ఎస్సీలు,ఓసీలు,రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు నిలిచారు.బీసీలలో మెజారిటీ ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, కొందరు బీజేపీ వైపు మొగ్గు చూపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటు వేయడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను కేసీఆర్ పై యుద్ధానికి కార్యోన్ముఖులుగా మార్చిన నాయకుడు రేవంత్ రెడ్డి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ పరిపాలనను అధిగమించాలంటే తప్పనిసరిగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా పరిపాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానంగా దృష్టి పెట్టవలసి వస్తున్నది.అలాగే కేసీఆర్ కన్నా ఎక్కువగా తెలంగాణ ప్రజల ముందు ఫలితాలను ప్రదర్శించాలి.తెలంగాణ ప్రజలలో కాంగ్రెస్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి బిఆర్ఎస్,బిజెపిలను నిలువరించాలంటే రాజనీతితో పాటు యుద్ధ నీతి కూడా అవసరం. తెలంగాణలో సీఎం రేవంత్ అవలంబిస్తున్న 'సోషల్ ఇంజనీరింగ్ నమూనా' కాంగ్రెస్ పార్టీని ప్రభావితం చేసే అవకాశాలున్నవి.అయితే దీని ప్రభావాన్ని అంచనా వేయడానికి 2028 ఎన్నికల ఫలితాలే నిదర్శనం కానున్నవి.

**మతతత్వ ముద్ర ఉన్న భారతీయ జనతా పార్టీ కూడా 'సామాజిక సమీకరణాల్లో'నూ ఏ ఇతర పార్టీతో తీసిపోని విధంగా వ్యూహాలు రచిస్తోంది.దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్న కమలనాథులు, తెలుగు రాష్ట్రాల్లో కులాలవారిగా లెక్కలు వేస్తూ బలం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.నిజానికి ఈ ప్రయత్నం గత కొన్నేళ్ల క్రితమే మొదలైంది. ఉత్తరాది రాష్ట్రాల్లో విజయవంతమైన ఓ ఫార్ములాను అనుసరించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. ఏ రాష్ట్రంలో అయినా రాజకీయాల్లో ఒకటీ,రెండు,లేదా మూడు,నాలుగు సామాజికవర్గాలదే ఆధిపత్యం ఎక్కువ.హరియాణా రాష్ట్రంలో జాట్ల ఆధిపత్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఏ పార్టీ వచ్చినా జాట్ వర్గానికి చెందినవారే ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం అక్కడ ఆనవాయితీ. ఈ సాంప్రదాయానికి బ్రేకులు వేసి బీజేపీ జాటేతర వర్గాలను ఏకం చేసే ప్రయత్నం చేసింది.'జాటేతర' నేతనే సీఎం సీటుపై కూర్చోబెట్టింది.**

ఉత్తర్ ప్రదేశ్ లో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు ఒక్కొక్కటీ ఒక్కో సామాజికవర్గం ఓటు బ్యాంకు మీద ఆధారపడి రాజకీయాలు చేస్తున్నాయి.యాదవులు పూర్తిగా సమాజ్‌వాదీ వెంట, దళితులు పూర్తిగా బహుజన్ సమాజ్ పార్టీ వెంట నిలిచేవారు. ముస్లిం మైనారిటీల ఓట్ల కోసం అటు ఎస్పీ,ఇటు బీఎస్పీ,జాతీయ పార్టీ కాంగ్రెస్ ఎవరికి వారే గాలం వేస్తూ ఉండేవారు. అయితే ముస్లింలలో అత్యధికులు సమాజ్‌వాదీ పార్టీ వెంట నిలిచేవారు.ఈ 'సోషల్ ఇంజనీరింగ్'ను బీజేపీ నాయకత్వం తమ సాంప్రదాయ ఓటు బ్యాంకులయిన బ్రాహ్మణ్, బనియా,ఠాకూర్లతో పాటు యాదవేతర బీసీలను తమవైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యింది. బీసీల్లో యాదవులకు తప్ప మిగతా కులాలకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదన్న ఆవేదనను బీజేపీ పట్టుకుంది. దళితుల్లోనూ చమార్లకు తప్ప ఇతరులకు ప్రాధాన్యత లేదన్న అసంతృప్తిని కూడా గ్రహించి దళిత ఓటు బ్యాంకులోనూ చీలిక తీసుకొచ్చింది.అలాగే త్రిపుల్ తలాఖ్ బిల్లు ద్వారా ముస్లిం ఓటు బ్యాంకులోనూ మహిళల ఓట్లను చీల్చే ప్రయత్నం చేసింది.

ఆంధ్రప్రదేశ్ విభజన కంటే ముందు కొన్ని దశాబ్దాలుగా ఆర్థికంగా బలంగా ఉన్న కమ్మ,రెడ్డి సామాజికవర్గాల మధ్యనే అధికారం చేతులు మారుతూ వస్తోంది.సహజంగానే రాజ్యాధికారానికి దూరంగా ఉన్న మరికొన్ని బలమైన సామాజికవర్గాల్లో అసంతృప్తి ఉంటుంది. జనాభాలో సంఖ్యాబలం ఉన్నప్పటికీ రాజ్యాధికారం దక్కించుకోలేకపోతున్నామనే ఆవేదన కాపుల్లో బలంగా ఉందన్నా సంగతి తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచే బిజెపి ఆంధ్రప్రదేశ్ లో తన వ్యూహాన్ని అమలు చేసే ప్రయత్నం చేసింది. ఒక దశలో పార్టీ వీడి వెళ్లిపోయేందుకు సిద్ధపడ్డ కన్నా లక్ష్మీనారాయణను ఆపి మరీ రాష్ట్రాధ్యక్ష బాధ్యతలు భుజాన పెట్టడం వెనుక వ్యూహం ఇదే. ఎన్నికల ఫలితాలు చూస్తే బీజేపీ పాచిక పారలేదు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు కాపు ఓట్లను ఆకర్షించుకునే ప్రయత్నాలు చేయడం వల్ల ఆ ఓట్లు చీలిపోయాయి.పైగా కాపులు సొంతం చేసుకుంటారనుకున్న జనసేనను, తెలుగుదేశం బీటీమ్‌గా భావించి పూర్తిగా సొంతం చేసుకోలేకపోయారు.అయినప్పటికీ జనసేన రాష్ట్రంలో 6.78 శాతం ఓట్లను సాధించింది. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల వరకే లెక్కలు వేస్తే అక్కడ ఇంకాస్త ఎక్కువగానే ఉందని తేలింది.

**2024 లో బిజెపి,తెలుగుదేశం,జనసేన కూటమిగా ఏర్పడిన తర్వాతే ఫలితాలు ఆశించినట్టు వచ్చాయి.జనసేనతో దోస్తీ చేసి,పవన్ కళ్యాణ్ ద్వారా కూటమి ఏర్పాటుకు నాంది పలికింది. అయితే కేవలం కాపులను మాత్రమే నమ్ముకుంటే సరిపోదని రెడ్డి,దళిత, మైనారిటీ వర్గాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటుబ్యాంకుగా ఉన్నందున అవి మినహా మిగతా వర్గాలను కూడా ఏకం చేసి విజయం సాధించారు. కాపు+కమ్మ+బీసీ కాంబినేషన్ 'క్లిక్' అయినట్టు బీజేపీ విశ్లేషించింది. ఆర్థికంగా బలంగా ఉన్న కమ్మ వర్గం సమాజాన్ని ప్రభావితం చేసే మీడియా,సినీమా రంగాల్లోనూ ఆధిపత్యం కలిగి ఉన్నారు.వారికి కాపులు, బీసీ ఓటుబ్యాంకును జోడించి సామాజిక సమీకరణాల్లో బలంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టగలిగారు. రాజ్యసభ నుంచి మొత్తం నలుగురు టీడీపీ ఎంపీలను బీజేపీలో చేర్చుకోగా, అందులో ఇద్దరు కమ్మ వర్గానికి చెందినవారే.**

''మీకు రోగం వస్తె బీసీ డాక్టర్ దగ్గర వెళ్తారా? లేక ఎంబీబీఎస్ చేసి ఎండీ చేసిన మంచి ఎక్స్‌పర్ట్ డాక్టర్ దగ్గర వెళ్తారా?మీరు ఇల్లు కట్టాలి అంటే మంచి ఆర్కిటెక్ట్ దగ్గర వెళ్తారా లేక బీసీ ఆర్కిటెక్ట్ దగ్గర వెళతారా?.మీరు హోటల్ వెళ్లి ఏమన్నా ఆర్డర్ చెయ్యాలి అంటే వంట బాగా చేసే హోటల్ కి వెళ్తారా లేక బీసీ వంటవాడు ఉన్న హోటల్ వెళ్తారా ? ఈ ప్రశ్నలకు జవాబుగా బీసీ ఉన్న వాటి దగ్గరే వెళ్తా అంటే మీరు బీసీ సీఎం చేసే పార్టీ కే ఓట్ వెయ్యండి''ఇటీవల ఒక పోస్టు సోషల్ మీడియాలో కనిపించింది.''ఓట్ వేసే ముందు వీడు మనోడా కాదా? ఎప్పుడు గుర్తు రాని కులం మతం ఒక్క ఓట్ వేసే ముందు మన మనసులో వచ్చి తిష్ట వేస్తాయి. తప్ప రాజకీయ నాయకులది కాదు ఇలాంటి వాటిని ఇంకా ప్రోత్సహిస్తున్న వాళ్లదే తప్పు తప్ప రాజకీయ నాయకులది కాదు''.అని ఆ పోస్టు ముగుస్తుంది.

**పైగా వెనుకబడిన తరగతుల ప్రజలంతా అసంఘటిత వర్గం.కనుక ఆ వర్గం చీలికలు పేలికలై ఉన్నది.అన్ని రాజకీయ పార్టీల్లో స్వల్ప ప్రయోజనాలా కోసమో,ఇతర అవసరాల కోసమో,లేదా పదవుల కోసమో నాయకులు,కార్యకర్తలుగా ఉండడానికే వారికిష్టం. కమ్మ,రెడ్డి,వెలమ వలె డబ్బు ఖర్చు పెట్టడానికి ఇతరులు భయపడతారు. రాజ్యాధికారం కావాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో 'పిసినారి తనం'పనికి రాదు. రాజకీయ వ్యూహం,బలం,బలగంతో పాటు డబ్బును నీళ్లలా ఖర్చు పెట్టగలిగినవారే అధికారం అంచువరకు వెడతారు. తెలంగాణలో వివేక్,మధుయాష్కీ,పొన్నాల లక్ష్మయ్య,భట్టి తదితరులెందరో అన్ని బలాలున్నా చాణక్యం లేకపోవడమో,డబ్బు ఖర్చు చేసే విషయంలో అభద్రతతో వారిని వెనుక బెంచీల్లోకి నెట్టివేస్తున్నాయి.**

కాగా రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బిసిలను ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా సూర్యాపేట ఎన్నికల సభలో వాగ్దానం చేశారు. కానీ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసి,పార్టీ గ్రాఫ్ పెంచిన బండి సంజయ్ ను తొలగించి కిషన్ రెడ్డిని నియమించడం దేనికి సంకేతం? అంతకు ముందు ఆర్.కృష్ణయ్యను సీఎం అభ్యర్థిగా ప్రకటించిన చంద్రబాబు ఎన్నికల తర్వాత టిడిపి. ఎల్.పి.నాయకుడిగా కూడా అవకాశం ఇవ్వకపోవడం వెనుక రాజకీయం ఏమిటి?

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



## జేసీ అశోక్ కుమార్

**భూపాలపల్లి, మహా:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ జెసి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 22 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేస్తాం

**పార్టీకి సేవ చేసిన వారికి గుర్తింపు, పదవులు.. డీసీసీపి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




**హన్మకొండ మహా;** హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని పునరుద్ధరించేందుకు పూర్తి స్థాయి ప్రక్షాళన అవసరమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండలోని కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పార్టీ కోసం నిజంగా కష్టపడిన వారికే బాధ్యతలు, పదవులు లభిస్తాయని నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారిని ప్రోత్సహించడమే నా ప్రధాన లక్ష్యమని వారికోసం భారీగా బహుమతులు కూడా ప్రకటిస్తానని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణను పాటించడమే ముఖ్యమని స్పష్టం చేసిన ఆయన, వ్యతిరేక స్వరాలు వినిపిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం లభించాల్సిందేనని అయితే, పదవుల్లో ఉన్నప్పటికీ కార్యకలాపాల్లో ఆసక్తి చూపని వారిని పక్కకు తప్పించడం తప్పదని స్పష్టంగా చెప్పారు. తనపై వ్యక్తిగతంగా నష్టం చేసిన వారిని పరిగణనలోకి తీసుకోనన్న ఆయన, పార్టీకి నష్టం కలిగించే చర్యలను మాత్రం ఏ మాత్రం ఉపేక్షించబోనని హెచ్చరించారు. 10 ఏళ్లలో ఎన్నో కష్ట నష్టాలకు, అక్రమ కేసులకు ఓర్చు కొని నిలబడ్డామని నాయకులు కాస్త ఓపిక పడితే పదవులు వస్తాయని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో పీసీసీ సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు,యువజన నాయకులు, డివిజన్ అధ్యక్షులు బూత్ స్థాయి కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**కాటారం మహా :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కాటారం తహసిల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం మండలంలోని దేవరాంపల్లి, గూడూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి రిజిస్టర్లో నమోదు చేస్తున్నారు. దేవరాంపల్లి గ్రామంలో 172, గూడూరులో 129 యుద్ధ సమస్యల పైన రైతులు నరకాసులు ఇచ్చినట్లు తహసిల్దార్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకన్న, వి ఆర్ ఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 64 ఫిర్యాదులు అందాయి

- ప్రజా సమస్యల సత్వర పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ఈనెల 12 నుంచి పాఠశాలల పునః ప్రారంభం
- విద్యార్థులకు అందుబాటులో పుస్తకాలు యూనిఫామ్స్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 24, ఇతర శాఖలకు - 40, మొత్తం 64 దరఖాస్తులు అందాయి. పాఠశాలల పునః ప్రారంభం గురించి... జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అధికారులతో మాట్లాడుతూ... పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత, పచ్చదనం ఉండాలని, తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ ముహూర్తాలకు రెండు నెలల విరామం

**ఆగస్టు నుండి శ్రావణమాసంలో శుభ ముహూర్తాలు**

**కాటారం మహా :** వివాహాలు, గృహప్రవేశాలు శుభ కార్యాలు చేసేందుకు ఆశావాహులు రెండు నెలలు ఆగాల్సిందే. సోమవారం నుంచి మూఢాలు ప్రారంభమయ్యాయి దీంతో శుభముహూర్తాలకు బ్రేక్ పడింది ఆషాడం మాసం లో ఎలాంటి పనులు చేయరు. ఆషాడ మాసం జూలై 24 వ తేదీ వరకు ఉంటుంది. జూలై నెల 28 నుండి శ్రావణ మాసంలో వివాహాది శుభ ముహూర్తాలు ప్రారంభమవుతాయి. ఈనెల 8వ తేదీతో పెళ్లి ముహూర్తాలు ముగిశాయి జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో పెళ్లిళ్లతో పాటు గృహప్రవేశాలు జరిగాయి. జులై నెల నుండి నవంబర్ 26వ తేదీ వరకు వివాహ ముహూర్తాలు ఉన్నాయి. ఇంగ్లీష్ సంవత్సరాది ప్రకారం డిసెంబర్ నెల శూన్యమాసంలో శుభ ముహూర్తాలు లేవు.



హైదరాబాద్ కేబినెట్ మంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన జగిత్యాల జిల్లా ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం నాడు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రి లక్ష్మణ్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నవంబర్ నెల లోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్థవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ పూర్తయ్యిందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతివిద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరగాలని, ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విష సర్పాలు, క్రిమి కీటకాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడీలను బలోపేతం చేయాలని, అవసాన దశలో ఉన్న సెంటర్లను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, మహా :** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు ఒడితల, పాశిగడ్డతండా, గోపాలపురం, కొత్తపేట, బావుసింగ్ పల్లి, జడలపేట, వరికోల్ పల్లి, నైన్ పాక, అందుకుతండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి, నవాబుపేట, తిరుమలాపూర్, జూకల్, చల్లగరిగ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తపేట గ్రామంలో నరేగా నిధులు రూ.15 లక్షలతో ఆర్ అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు కొత్తగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం బావుసింగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గిద్దెముత్తారం గ్రామంలో రూ.15 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేట గ్రామంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన ఐకేపీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ధ్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని అన్నారు.

# సైకాలజీలో కె.రాధకు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**రాధను ప్రశంసించిన మేయర్, పలువురు ప్రముఖులు**



**వరంగల్ మహా;** వరంగల్ నగరం లోని లాల్ బహదూర్ బీ ఈ డి కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకురాలు కె రాధకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ పట్టణం లోని మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ కె రాధ 2021లో ప్రవేశ పరీక్ష ద్వారా పీ హెచ్ డి లో ప్రవేశం పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రంజిత్ కుమార్ పర్యవేక్షణలో ఎఫికసి ఆఫ్ కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్ ఫర్ రెడ్యూసింగ్ సైకో సోషల్ ఇష్యూస్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు టీనేజర్స్ అనే అంశం పై పరిశోధనాత్మక గ్రంధాన్ని రచించి సమర్పించారు. తన పరిశోధనలో టీనేజర్స్ ఎదుర్కొనే సమస్యలు, వారి సామాజిక, మానసిక సర్దుబాటును గురించి పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధ మాట్లాడుతూ నేటితరం యువతకు కౌన్సిలింగ్ అత్యంత ముఖ్యమని వారి మానసిక ఎదుగుదలకు, ఒత్తిడి నియంత్రణకు పాఠశాల స్థాయి నుండే కౌన్సిలింగ్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన వంతు కృషి చేస్తానని డాక్టర్. రాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గోపాలచార్యులు సెక్రటరీ బి. ఎన్. రాజేశ్వర్ కళాశాల చైర్మన్. బి. శ్యాంసుందర్ , సెక్రటరీ.ప్రేమ్ కుమార్ రెడ్డి , ట్రెజరర్. డాక్టర్ .సూర్య కుమార్,ఓ .జి ఏ. మెంబర్ ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజ్ కుమార్ , ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్. కాలేశ్వరం సుమన్ శర్మ , తోటి సిబ్బంది గౌరవ డాక్టరేట్ పొందిన రాధ పై ప్రశంసల వర్షం కురిపించారు.

# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం




## హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**హన్మకొండ మహా:** ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టికృషి, సమన్వయం తో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం సాధ్యమవుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం పై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి అధ్యక్షతన నిర్వహించగా హాజరైన కలెక్టర్ ప్రావిణ్య గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానుల పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని సూచించారు. కాగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ అనంతరం లేబర్ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్, మాజీ ఎమ్మెల్సీ



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నగర మేయర్ తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు. సోమవారం వరంగల్ నగర పరిధి లోని 27 వ డివిజన్ పరిధి లో బల్దియా సాధారణ నిధులు రూ.30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్నకు సి సి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు, 37 వ డివిజన్ లోని బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) రూ. 20.00 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు అలాగే 38 వ డివిజన్ మధ్య కోట ప్రాంతం లో యాదవ పోచమ్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బల్దియా సాధారణ నిధులు రు. 25లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న నిర్మాణ పనుల తో పాటు బల్దియా సాధారణ నిధులు రూ.17.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, బైర బోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్ , బస్వరాజు కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, మీసాల ప్రకాష్,భాష పాక సదానందం, సయ్యద్ వసీం, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు



**హన్మకొండ మహా;** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు ను కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1,2,3,43, 44,45,46,55,56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలుకు పంపిస్తా అన్నారు.

## సీఈఓకు సహాయకారిగా ఏఐ

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కంపెనీ భవిష్యత్తు నాయకత్వం పనితీరుపై ఆసక్తికర ప్రకటన చేశారు. బ్లూమ్‌బర్గ్ టెక్ కాన్ఫరెన్స్‌లో పిచాయ్ పాల్గొని మాట్లాడారు. సంస్థ సీఈఓ తదుపరి నిర్ణయాలు తీసుకోవడానికి, రోజువారీ కార్యకలాపాల్లో సహాయపడటానికి కృత్రిమమేధ తోడుంటుందని చెప్పారు. ఈ ప్రకటన కృత్రిమ మేధ ఆధారిత ఉత్పాదకత పట్ల గూగుల్ నిబద్ధతను నొక్కిచెబుతుంది. కృత్రిమ మేధ మానవ నాయకత్వాన్ని భర్తీ చేయడానికి బదులుగా దాన్ని మెరుగుపరుస్తుందనే భావనను పిచాయ్ ప్రకటన బలపరుస్తుంది. ఎగ్జిక్యూటివ్ స్థాయి నాయకత్వంలో కృత్రిమ మేధను వాడడం, శ్రామిక శక్తి అంతటా ఏఐను ఏకీకృతం చేసే గూగుల్ విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ ప్రకటన ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. పిచాయ్ తెలిపిన వివరాల ప్రకారం కార్యనిర్వాహక నిర్ణయాలను ఆటోమేట్ చేయడానికి బదులుగా ఏఐ వ్యూహాత్మక సలహాదారుగా పనిచేస్తుంది. పెద్ద మొత్తంలో డేటాను సేకరించడానికి, వర్క్ ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడానికి, సృజనాత్మక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అన్వేషించడానికి నాయకులకు ఏఐ సహాయపడుతుంది.



### వైబ్ కోడింగ్

పిచాయ్ స్వయంగా రిప్లిట్, కర్సర్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోడింగ్ సాధనాలతో ప్రయోగాలు చేస్తున్నారు. వాటిని 'వైబ్ కోడింగ్' అని పిలుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణ ప్రాంప్ట్‌లతో కస్టమ్ వెబ్ పేజీలను సృష్టించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుంది. 2026 నాటికి గూగుల్ తన ఇంజినీరింగ్ టాలెంట్ పూల్‌ను విస్తరించడంలో ఏఐ కీలక భాగస్వామిగా పనిచేసే వ్యవస్థను ప్రోత్సహిస్తోంది.

## మోతీలాల్ ఓస్వాల్ నుంచి కొత్త ఫండ్.. ఇన్వెస్ట్ ఎక్కడ చేస్తారంటే..




బీఎస్ఈలో నమోదైన టాప్–1000 కంపెనీల్లో పెట్టుబడులకు అవకాశం కల్పించే లక్ష్యంతో మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ సంస్థ.. బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్ పేరుతో న్యూ ఫండ్ ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ నెల 19 వరకు పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.500. అభిరూప్ ముఖర్జీ ఈ పథకానికి మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. మార్కెట్ విలువ పరంగా టాప్100 లార్జ్‌క్యాప్ కంపెనీల్లో, తదుపరి మార్కెట్ విలువ పరంగా 150 మిడ్‌క్యాప్ కంపెనీలలో, ఆ తదుపరి 400 స్మాల్‌క్యాప్ కంపెనీల్లో, వీటి తర్వాత మార్కెట్ విలువ పరంగా 350 టాప్ మైక్రోక్యాప్ కంపెనీల్లో ఈ పథకం పెట్టుబడులు పెడుతుంది. టాప్250 కంపెనీలు మినహా మిగిలిన 750 కంపెనీలు స్మాల్, మైక్రోక్యాప్ కనుక అస్థిరతల రిస్క్ ఎక్కువగా ఉంటుందని ఇన్వెస్టర్లు గమనించాలి.

### ఎమ్‌కే ఇన్వెస్ట్‌మెంట్ నుంచి ఎస్ఎంఐడీ క్యాప్ ఫండ్

ఎమ్‌కే ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సంస్థ తాజాగా ఎస్ఐఎండీ క్యాప్ గ్రోత్ ఇంజిన్ ఫండ్‌ను ఆవిష్కరించింది. 2025–26లో రూ. 500–1,000 కోట్ల ఏయూఎం (నిర్వహణలోని అసెట్స్ పరిమాణం) లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఫండ్ ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ద్రవ్యోల్బణం .. వడ్డీ రేట్లు తగ్గుముఖం పట్టడం, కుటుంబాల ఆదాయం మెరుగుపడుతూ, వినియోగం పెరుగుతుండటం తదితర అంశాలన్నీ స్మాల్, మిడ్ క్యాప్ షేర్లలో ఇన్వెస్ట్ చేసేందుకు సానుకూలంగా నిలుస్తున్నాయని సంస్థ డైరెక్టర్ మనీష్ సంతాలియా తెలిపారు. వచ్చే 3–5 ఏళ్లలో ఈ షేర్లు మెరుగైన రాబడులు అందించే అవకాశాలు ఉన్నందున, ఇన్వెస్టింగ్‌కు అనువైనవిగా కనిపిస్తున్నాయని వివరించారు.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. బ్యాంక్ షేర్లదే హవా...

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. లండన్ లో యూఎస్‌చైనా వాణిజ్య చర్చలకు ముందు సానుకూల ప్రపంచ సెంటిమెంట్, బలమైన యూఎస్ ఉద్యోగాల డేటా, యూఎస్‌ఇండియా వాణిజ్య చర్చల పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలతో పాటు ఆర్బీఐ బలమైన ద్రవ్య విధాన చర్యల మద్దతుతో భారతీయ ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు సానుకూలంగా చలించాయి. ఇంట్రాడేలో 82,669 వద్ద గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్ 256.22 పాయింట్లు (0.31 శాతం) పెరిగి 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 కూడా 100.15 పాయింట్లు లేదా 0.4 శాతం లాభపడి 25,103.20 వద్ద ముగిసింది. రంగాలవారీగా చూస్తే రియల్టీ మినహా మిగతా అన్ని రంగాలు లాభాల్లో ముగిశాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనార్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్స్, ఐటీ, ఎనర్జీ 1 శాతానికి పైగా పెరిగాయి. సెన్సెక్స్‌లో కొటక్ మహీంద్రా బ్యాంక్,



బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, టీసీఎస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అదే సమయంలో ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.13 శాతం, 1.57 శాతం లాభాలతో ముగిశాయి. మరోవైపు మార్కెట్లలో అస్థిరతను అంచనా వేసే ఫియర్ ఇండెక్స్ (ఇండియా వీఐఎక్స్) 0.43 శాతం పెరిగి 14.69 వద్ద స్థిరపడింది.

## పేమెంట్ లేకుండా ట్రైన్, ఫ్లైట్ టికెట్లు

దేశంలో ఎక్కువమంది ప్రయాణించే రవాణా వ్యవస్థ రైల్వేలు. నిత్యం కోట్లాదిమంది రైళ్లలో వివిధ గమ్యస్థానాలకు ప్రయాణిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ రైలు సర్వీస్‌లతోపాటు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సైతం రైల్వే శాఖ అందిస్తోంది. ఇందులో భాగంగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్సీటీసీ) ప్రయాణికుల కోసం కొత్త డిజిటల్ పేమెంట్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. 'ఈపేలేటర్' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ స్కీమ్ ద్వారా ప్రయాణికులు రైలు, విమాన టికెట్లను బుక్ చేసుకుని తర్వాత ఎలాంటి వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. ఈపేలేటర్ ఆప్షన్ వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లు, టూర్ ప్యాకేజీలను ఈ ఆప్షన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. అంతేకాక, తత్కాల్ టికెట్లను బుక్ చేయడానికి కూడా ఈ సేవను ఉపయోగించుకోవచ్చు. ప్రయాణికులు ఎలాంటి వడ్డీ లేకుండా 14 రోజుల్లో చెల్లించవచ్చని ఐఆర్సీటీసీ తెలిపింది.



ఈపేలేటర్ సేవను పొందే ప్రక్రియ

తక్షణ, చెల్లింపు రహిత బుకింగ్ ప్రయోజనాలను పొందే ప్రక్రియ సాధారణ బుకింగ్ మాదిరిగానే సులభంగా ఉంటుంది. ఐఆర్‌సీటీసీ అందించే రైలు, విమానం లేదా టూర్ ప్యాకేజీలను ప్రయాణికులు ఎంచుకోవాల్సి ఉంటుంది. పేమెంట్ పేజీలోకి వెళ్లిన తర్వాత ప్రయాణికులు 'ఈపేలేటర్' ఆప్షన్‌ను ఎంచుకుని బుకింగ్‌ను కన్ఫర్మ్ చేసుకోవచ్చు. కార్డు వివరాలు లేదా వాలెట్ బ్యాలెన్స్ అవసరం లేదు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




## కర్మ అంటే ఇదేనేమో.. ట్రంప్‌పై మాస్ ట్రోలింగ్

**వాషింగ్టన్:** 'కర్మ' ఎవరినీ వదలదు అంటారు. అచ్చంగా ఇలాంటి అనుభవమే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురైంది. అంతకుముందు, మాజీ అధ్యక్షుడు జో బైడెన్.. విమానం ఎక్కుతున్న సమయంలో కిందపడిన సందర్భంలో ట్రంప్ ఆయనపై సెటైర్లు వేశారు. తాజాగా ట్రంప్ కూడా విమానం ఎక్కుతూ అలాగే కింద పడబోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పలువురు నెటిజన్లు ట్రంప్‌పై సెటైరికల్ కామెంట్స్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ న్యూజెర్సీలోని ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం మెట్లు ఎక్కుతున్న సమయంలో జారిపడ్డాడు. ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో క్యాంప్ డేవిడ్‌కు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ట్రంప్ మెట్లపై చేయివేసి పైకి లేచారు. అనంతరం, రూబియో సైతం కిందపడ బోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను పలువురు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. బైడెన్ 2.0 ట్రంప్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక, జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మెట్లు ఎక్కుతున్న సమయంలో బైడెన్ పలు సందర్భాల్లో కింద పడిపోయారు. దీంతో, బైడెన్‌ను టార్గెట్ చేసిన ట్రంప్.. పలుమార్లు ఎగతాళి చేసి మాట్లాడారు. ఇప్పుడు అలాంటి విచిత్ర పరిణామమే ట్రంప్‌కు కూడా ఎదురైంది.



## చీనాబ్ వంతెనపై అమూల్ కన్ను.. శభాష్ అన్న రైల్వే మంత్రి


**న్యూఢిల్లీ:** ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ అమూల్ సమయోచిత ప్రకటనల రూపకల్పనలో ముందుంటుందనే పేరు సంపాదించింది. కాలంతో పాటు చోటుచేసుకుంటున్న పరిస్థితులు, పరిణామాలను తన ప్రకటనల్లో 'అమూల్' ఎప్పటికప్పుడు జొప్పిస్తుంటుంది. తాజాగా అమూల్ ఇటీవలే ప్రధాని ప్రారంభించిన జమ్మూకశ్మీర్‌లోని చీనాబ్ వంతెనపై కన్నేసింది. ఇప్పుడు తన కొత్త ప్రకటనకు చీనాబ్ వంతెన బ్యాక్‌గ్రౌండ్‌ను వాడేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెన అయిన చీనాబ్ వంతెన ప్రారంభోత్సవ సమయాన అమూల్ కంపెనీ ఒక ప్రకటనను విడుదల చేసింది. ఈ ప్రకటనలో 'రైల్','రియలైజ్డ్' అనే పదాలను కలిపి 'ఎ డ్రీమ్ రైలైజ్డ్' అనే చమత్కారమైన పదజాలాన్ని తయారు చేసింది. ప్రకటనలో ట్యాగ్‌లైన్‌గా 'అమూల్, టికెట్ టు గ్రేట్ టేస్ట్' అని రాసింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటనను సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ఎక్స్'లో షేర్ చేశారు. అలాగే 'ధన్యవాదాలు అమూల్' అని రాశారు. ఈ పోస్ట్ 408.9కేను మించిన వీక్షణలను దక్కించుకుంది. చీనాబ్ వంతెనను అద్భుతమైన ఇంజనీరింగ్ పనితనంగా పరిగణిస్తున్నారు. దీనిని జూన్ 6న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో ఉన్న 1,315 మీటర్ల పొడవైన ఈ ఉక్కు వంతెనే తీవ్ర భూకంప కార్యకలాపాలను, అధిక గాలి వేగాన్ని తట్టుకునేలా నిర్మించారు.




## గ్రెటా థన్‌బర్గ్‌కు ఘోర అవమానం..
### గాజా దారిలో ఇజ్రాయెల్ అడ్డగింత

**గాజా:** యుద్ధంతో మరుభూమిగా మారుతున్న గాజాపై ఇజ్రాయెల్ మరోమారు తన ప్రతాపాన్ని చూపింది. స్వీడిష్ పర్యావరణ కార్యకర్త, ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ పేరుతో ఉద్యమాన్ని ఉద్యమాన్ని నడుపుతున్న గ్రెటా థన్‌బర్గ్‌తో పాటు పలువురిని గాజా స్ట్రిప్‌కు తీసుకువెళుతున్న మానవతా నౌక (హ్యూమానిటేరియన్ షిప్)ను ఇజ్రాయెల్ కమాండోలు అడ్డుకున్నారు. ఈ నౌకలో పాలస్తీనా అనుకూల ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కూటమి (ఎఫ్ఎఫ్‌సీ)కి చెందిన కార్యకర్తలలో పాటు యూరోపియన్ పార్లమెంట్ (ఎంఈపీ) సభ్యురాలు రిమా హసన్ కూడా ఉన్నారు. తాజాగా లైఫ్ జాకెట్లు ధరించి, చేతులు పైకెత్తి కూర్చున్న కొందరి ఫోటోను ఇజ్రాయెట్ పోస్ట్ చేసింది. ఫ్రీడమ్ ఫ్లోటిల్లా సిబ్బందిని ఇజ్రాయెల్ సైన్యం అంతర్జాతీయ జలాల్లో తెల్లవారుజామున అరెస్టు చేసిందని ఇజ్రాయెల్ పేర్కొంది. మానవతావాద సమూహాల కూటమి (ఎఫ్ఎఫ్‌సీ)టెలిగ్రామ్ యాప్‌లో మాడ్లీన్‌తో సంబంధం కోల్పోయామని, ప్రయాణికులను ఇజ్రాయెల్ దళాలు కిడ్నాప్ చేశాయని పేర్కొంది. శుక్రవారం సిసిలీ నుంచి బయలుదేరిన ఈ నౌక ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధానికి ముందు నుంచి గాజాపై ఇజ్రాయెల్ నావికా దిగ్బంధనను సవాలు చేస్తూ వస్తోంది. అలాగే బాధితులకు సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఎఫ్ఎఫ్‌సీ తెలిపింది. తాజాగా ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నౌకను సెలబ్రిటీల సెల్ఫీ నౌకగా పేర్కొంది. అది ఇజ్రాయెల్ తీరానికి సురక్షితంగా చేరుకుంటుందని, ఓడలో ప్రయాణిస్తున్న కార్యకర్తలు ప్రచారం పొందడానికి, మీడియాను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారని ఆరోపించింది.

గడచిన రెండు వారాల్లో 1,200కు పైగా సహాయ ట్రక్కులు ఇజ్రాయెల్ నుండి గాజాలోకి ప్రవేశించాయని, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ గాజాలోని పౌరులకు దాదాపు 11 మిలియన్ల ఆహారాన్ని పంపిణీ చేసిందని ఇజ్రాయెల్ ఒక పోస్టులో పేర్కొంది. మాడ్లీన్ గాజాకు చేరుకోకుండా, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదేశించిన దరిమిలా ఈ ఓడను ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకుంది. గాజాలోని హమాస్ ఉగ్రవాదులకు ఆయుధాలు చేరకుండా నిరోధించడానికే ఇటువంటి చర్యలు చేపడుతున్నామని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇది సహాయం కాదని, ప్రచార స్టంట్ అని, వారి వద్ద 100 పౌండ్ల కంటే తక్కువ విలువచేసే సహాయక సామగ్రి ఉందని, ప్రతిరోజూ గాజాకు పంపిణీ అవుతున్న దాని కన్నా ఇది చాలా తక్కువ మొత్తం అని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయ ప్రతినిధి గై నిర్ మీడియాకు తెలిపారు. అయితే ఇజ్రాయెల్ చేపట్టిన ఈ సముద్ర దిగ్బంధం చట్టవిరుద్ధమని ఎఫ్ఎఫ్‌సీ పేర్కొంది.గాజాకు చేరుకునేందుకు మేము చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకునే హక్కు ఇజ్రాయెల్‌కు లేదని ఒక ప్రకటనలో తెలిపింది. ఎఫ్ఎఫ్‌సీ నౌక కాన్సైన్స్ గత మేలో మొదటిసారి గాజాకు చేరుకోవడానికి ప్రయత్నించింది. అయితే మాల్టా తీరంలో అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఈ నౌకపై డ్రోన్ దాడి జరగడంతో ప్రయాణం రద్దయ్యింది.






## 11న ఇమ్రాన్ ఖాన్ విడుదల?

**హైదరాబాద్:** అల్-ఖాదిర్ ట్రస్ట్ కేసులో బెయిల్ లభిస్తే జూన్ 11వ తేదీన పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ జైలు నుంచి విడుదలయ్యే వీలుందని పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ చీఫ్ గోహర్ అలీఖాన్ ప్రకటించారు. దాదాపు రూ.2,200 కోట్ల అల్-ఖాదిర్ యూనివర్సిటీ ట్రస్ట్ కేసులో ఇమ్రాన్ ఖాన్, అతని భార్య బుష్రా బీబీలకు పడిన శిక్షలను రద్దుచేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ఇస్లామాబాద్ హైకోర్టు జూన్ 11న నిర్ణయం తీసుకోనుందని అలీఖాన్ ఆదివారం చెప్పారు. పదవి కోల్పోయాక 72 ఏళ్ల ఇమ్రాన్ 2023 ఆగస్ట్ నుంచి రావల్పిండి నగరంలోని అడియాలా జైలులో గడుపుతున్నారు.

## జర్నలిస్ట్‌ను బెదిరించిన ఖలిస్తానీ మద్దతుదారులు

### కెనడాలోని వాంకోవర్ సిటీలో ఘటన.. దుండగుల్లా వ్యవహరించారన్న కెనడా పాత్రికేయుడు

**వాంకోవర్:** కెనడా గడ్డపై తరచూ భారత వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఖలిస్తానీ వేర్పాటువాదులు తాజాగా కెనడియన్ జర్నలిస్ట్‌ను బెదిరించారు. ర్యాలీని తన కెమెరాలో రికార్డ్ చేస్తున్నందుకు జర్నలిస్ట్ మోకా బెజిర్‌గన్‌ను కొట్టినంత పనిచేశారు. ఆదివారం జరిగిన ఈ ఘటన తాలూకూ వివరాలను మోకా తర్వాత వెల్లడించారు. ఉద్యమకారులంతా దుండగుల్లా వ్యవహరించారని, ఉద్దేశపూర్వకంగా తనను లక్ష్యంగా చేసుకున్నారని మోకా చెప్పారు. "ఈ ఘటన జరిగిన రెండు గంటలవుతున్నా నా శరీరం ఇంకా వణికిపోతోంది. ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అని కూడా చూడకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించారు. నన్ను చుట్టుముట్టి బెదిరించారు. నా ఫోన్ బలవంతంగా లాక్కున్నారు. గతంలో ఖలిస్తానీ ఉద్యమాలపై సొంతంగా రిపోర్టింగ్ చేసినందుకు నాపై కక్షగట్టారు. ఖలిస్తానీవేర్పాటువాదులపై నేను తటస్థ వైఖరిని



ప్రదర్శించడం వాళ్లకు నచ్చలేదనుకుంటా. అందుకే నన్ను కొట్టినంత పనిచేశారు. కెనడా, బ్రిటన్, అమెరికా, న్యూజిలాండ్‌లలో ఖలిస్తానీయుల వైఖరిని నా రిపోర్టింగ్ ద్వారా ప్రపంచానికి తెలియజేశా. అందుకే గతంలో వీళ్లు నన్ను ఆన్‌లైన్‌లో ఇష్టమొచ్చిన పదజాలంతో తిట్టారు. ఆదివారం వాంకోవర్‌లో వాళ్ల ర్యాలీని నేను కెమెరాలో రికార్డ్‌చేస్తుంటే అడ్డుకున్నారు. టచ్ చేస్తే ఊరుకునేది లేదని బెదిరించారు. నా పనికి అడ్డురావొద్దని వారించినా వాళ్లు వినిపించుకోలేదు. పదేపదే నా వెనకాల పడ్డారు. ముఖ్యంలో వారిలో ఒకడు నన్ను బాగా ఇబ్బంది పెట్టాడు. అందుకే అతనిపై పోలీసులకు ఫిర్యాదుచేశా. గతంలోనూ అతనిపై ఫిర్యాదుచేశా" అని జర్నలిస్ట్ మోకా తర్వాత ఒక వీడియోను విడుదలచేశారు. కెనడాలో ఖలిస్తానీవేర్పాటువాదుల ఆగడాలు ఎక్కువయ్యాయని అక్కడి అధికార యంత్రాంగానికి భారత ప్రభుత్వం పలుమార్లు ఫిర్యాదుచేసినా కెనడా సర్కార్‌లో ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. దీంతో ఖలిస్తానీ సానుభూతిపరులకు కెనడా స్వర్గధామంగా తయారైంది.



# సర్దార్ 2 సినిమా పూర్తి..

కోలీవుడ్ నటుడు కార్తీ కథానాయకుడుగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో ఎస్.లక్ష్మణన్ తన ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఇంతకుముందు నిర్మించిన చిత్రం సర్దార్. కార్తీ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రం విడుదలై మంచి విజయాన్ని సాధించింది. దీంతో అదే కాంబినేషన్లో తాజాగా రూపొందుతున్న చిత్రం సర్దార్-2. ఇందులోనూ కార్తీ ద్విపాత్రాభినయం చేస్తుండగా నటుడు ఎస్‌జే సూర్య, మాళవికమోహన్, ఆషికా రంగనాథ్, రాజిషా విజయన్, యోగిబాబు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. శ్యామ్ సీఎస్ సంగీతాన్ని, జార్జ్ చాయాగ్రహణం అందిస్తున్న ఈచిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేశారు. స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఆ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇది సర్దార్ చిత్రానికి మించి ఉంటుందని నిర్మాత లక్ష్మణన్ పేర్కొన్నారు. బడ్జెట్ విషయంలోనూ ఎక్కడ రాజీ పడకుండా ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఈ చిత్ర షూటింగ్ పూర్తి అయింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇది బ్రహ్మాండమైన యాక్షన్ అడ్వెంచర్ కథాచిత్రంగా ఉంటుందని కార్తీ తన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా ప్రస్తుతం సర్దార్-2 చిత్రాన్ని త్వరలోనే తెరపైకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు యూనిట్ వర్గాలు పేర్కొన్నాయి.



# ఎలా ఉండే త్రివిక్రమ్.. ఎలా అయిపోయాడు!

తెలుగులో టాప్ డైరెక్టర్స్ అనగానే గుర్తొచ్చే పేరు త్రివిక్రమ్. రైటర్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈయన.. టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో గుర్తుండిపోయే సినిమాలు ఎన్నో తీశారు. అలాంటి ఈయన పరిస్థితి ప్రస్తుతం అస్సలు బాగోలేదు. పేరుకే స్టార్ డైరెక్టర్ గానీ సరైన కాంబో సెట్ చేసుకోలేక పూర్తిగా కన్ఫ్యూజ్ అవుతున్నారు. దీంతో ఎలా ఉండే త్రివిక్రమ్ ఎలా అయిపోయారా అని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. ఇంతకీ అసలేం జరుగుతోంది? త్రివిక్రమ్ పేరు చెప్పగానే కుటుంబ కథా చిత్రాలు, పంచ్‌లు, ప్రాస డైలాగ్స్ గుర్తొస్తాయి. కానీ అరవింద సమేత, అల వైకుంఠపురములో సినిమాల తర్వాత ఈయన.. దర్శకుడిగా పూర్తిగా గాడి తప్పారా అనిపిస్తుంది. ఎందుకంటే 'అల వైకుంఠపురములో' తర్వాత ఎన్టీఆర్‌తో ఓ మూవీ ప్లాన్ చేశారు. కానీ అది క్యాన్సిల్ అయిపోయింది. దీంతో మహేశ్ బాబుతో ప్రాజెక్ట్ సెట్ చేసుకున్నారు. తొలుత ఓ సబ్జెక్ట్‌తో సినిమా మొదలుపెట్టారు గానీ కొన్నిరోజులకే దాన్ని పక్కనబెట్టి మరో కథతో సినిమా తీసి రిలీజ్ చేశారు. అదే 'గుంటూరు కారం'. మహేశ్ అభిమానులకు ఈ మూవీ నచ్చింది గానీ మిగతా వాళ్లకు పెద్దగా కనెక్ట్ కాలేదు. 'గుంటూరు కారం' గతేడాది సంక్రాంతికి వచ్చింది. అప్పటి నుంచి త్రివిక్రమ్ ఖాళీగానే ఉంటున్నారు. మధ్యలో అల్లు అర్జున్‌తో ప్రాజెక్ట్ సెట్ అయింది. భారీ బడ్జెట్‌తో మైథలాజికల్ కథతో దీన్ని తీస్తున్నామని నిర్మాత నాగవంశీ కూడా పలుమార్లు చెప్పుకొచ్చారు. ఏమైందో ఏమో గానీ అల్లు అర్జున్.. దీన్ని పక్కనబెట్టి అట్లీతో సినిమా మొదలుపెట్టారు. ఫలితంగా త్రివిక్రమ్ పరిస్థితి మళ్లీ మొదటకొచ్చింది. ప్రస్తుతం ఖాళీగానే ఉన్నారు. రామ్ చరణ్, వెంకటేశ్‌తో సినిమాలు చేస్తారనే రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇవి చేసినా సరే టాలీవుడ్‌కే పరిమితమయ్యే మూవీస్ అవుతాయేమో? త్రివిక్రమ్‌తో పాటు దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టిన రాజమౌళి, సుకుమార్ లాంటి చాలామంది డైరెక్టర్స్.. ప్రస్తుతం పాన్ ఇండియా రేసులో టాప్ స్పీడుతో దూసుకెళ్తున్నారు. త్రివిక్రమ్ మాత్రం ఇంకా ఏ హీరోతో మూవీ చేయాలా అని కన్ఫ్యూజ్ అవుతున్నారు. అటు దర్శకుడిగా ఎవరితో సినిమా చేయాలా అనే దగ్గర నుంచి బన్నీతో ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అనేది తెలియని పరిస్థితి. మరి ప్రస్తుత అడ్డంకులన్నీ దాటుకుని త్రివిక్రమ్ ఏం చేస్తారో చూడాలి?

# ధూమ్4లో మహేష్ బాబు..

## ఆ ఊహే అద్భుతంగా ఉందిగా..!

మన టాలీవుడ్ హీరోలు మెల్లగా బాలీవుడ్‌లో జెండా పాతే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మధ్య ఎన్టీఆర్ వార్ 2 చిత్రంలో హృతిక్‌తో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా హిట్ అయితే ఎన్టీఆర్ బాలీవుడ్‌లో బిజీ కానున్నాడు. ఇక ఇప్పుడు మహేష్ బాబుకి టైం వచ్చింది. ధూమ్ 4లో సూపర్ స్టార్ నటించనున్నాడు అనే వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇది జరిగితే అద్భుతమే. ధూమ్ 4 సంచలనంగా మారడం ఖాయం. ధూమ్ సిరీస్ లలో జాన్ అబ్రహాం, హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ లు నటించగా, ఈ సినిమాలతో వారి రేంజ్ పెరిగింది. ధూమ్ ఫ్రాంచైజీకి కూడా ప్రత్యేక అభిమానులు ఉన్నారు. ధూమ్ 4 ఎప్పుడు మొదలవుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు యాక్షన్ చిత్రాల సంచలనం అయాన్ ముఖర్జీ.. ధూమ్4కి రంగం సిద్ధం చేయబోతున్నట్టు ప్రచారం జరుగుతుంది. హీరోగా రణబీర్ కపూర్‌ని తీసుకోవాలని అనుకుంటున్నాడట. మహేష్ బాబు పేరుని కూడా పరిశీలిస్తున్నాడట దర్శకుడు అయాన్. ధూమ్4లో మహేష్ బాబు నటిస్తే సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం మహేష్ బాబు దర్శక ధీరుడు రాజమౌళి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతుంది.

ఈ సినిమాతో మహేష్ రేంజ్ ఎల్లలు దాటడం ఖాయం. ఈ సినిమా తర్వాత ధూమ్ 4 వస్తే బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న సినీ లవర్స్ ఎదురుచూస్తున్నారు. ఎస్ఎస్ఎంబీ29 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాను ప్రారంభించారు రాజమౌళి. అమెజాన్ అడవుల నేథ్యంలో అడ్వెంచరస్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు రచయిత విజయేంద్ర ప్రసాద్ గతంలో ప్రకటించారు. సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. ఇప్పటికే ప్రియాంకా షూటింగ్ లోనూ జాయిన్ అయ్యింది. ఇక ఈ సినిమా తర్వాత మహేష్ బాబు కోసం ముగ్గురు దర్శకులు రెడీ అవుతున్నారని తెలుస్తుంది. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ బాబుతో సినిమా చేయడానికి బుచ్చిబాబు , సందీప్ రెడ్డి వంగ నాగ్ అశ్విన్ రెడీగా ఉన్నారని అంటున్నారు.



# సాయం చేయాలంటూ మంచు మనోజ్ ట్వీట్



భైరవం సినిమాతో చాలా విరామం తర్వాత మళ్లీ వెండితెరపైకి వచ్చారు మంచు మనోజ్.. తొమ్మిదేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న ఆయన ఈ మూవీతో మెప్పించారు. అయితే, తాజాగా రెండురోజుల ఒక చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు సాయం చేయాలంటూ మనోజ్ ఒక పోస్ట్ చేశారు. సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న దానిని చూసిన అభిమానులు, నెటిజన్లు తోచినంత సాయం చేస్తున్నారు. మంచు మనోజ్ కొంత కాలంగా ఆస్తుల పంపకాల విషయంలో తన కుటుంబంతో ఫైట్ చేస్తున్న విషయం తెలిసిందే. సాయం చేయాలంటూ మంచు మనోజ్ ఇలా ట్వీట్ చేశారు. ' రెండురోజుల చిన్నారి తన ప్రాణాలను కాపాడుకునేందుకు పోరాడుతుంది. పుట్టకతోనే ఇలాంటి కష్టాలు పడుతున్న ఆ చిన్నారిని చూస్తుంటే చాలాబాధేస్తుంది. ఆ చిన్నారిని రక్షించుకునేందుకు ఆ కుటుంబం మొత్తం పోరాడుతుంది. కానీ, ఆమెను కాపాడటానికి రూ.10 లక్షలు అవసరం. అది వారికి చాలా పెద్ద మొత్తం. మీ వంతు సాయం చేయండి. అది ఎంతైనా కావచ్చు ఒక ప్రాణం నిలబడుతుంది. నేను నా వంతు సాయం చేశాను. ఈ చిన్నారిని కాపాడటానికి మనందరం కలిసి సాయం చేద్దాం. ప్రతి సాయం కూడా విలువైనదే.' అంటూ ఆ చిన్నారి కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాను షేర్ చేశారు. అయితే, చాలామంది సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కానీ, వారి బ్యాంక్ వర్క్ చేయడం లేదని కొందరు స్క్రీన్ షాట్స్ పంపడంతో.. మంచు మనోజ్ మరోక బ్యాంక్ ఖాతా నంబర్‌ను షేర్ చేశారు. అయితే, ఈ విషయంలో కొందరు నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. రూ. 10 లక్షలు ఇవ్వలేని స్థితిలో ఉన్నావా అన్నా అంటూ అభిమానులు కూడా కామెంట్ చేస్తున్నారు. కానీ, మరికొందరు మాత్రం మనోజ్‌ను మెచ్చుకుంటూ సాయం చేయడంలో తామందరినీ భాగస్వామ్యం చే య డం చా లా సంతోషం అంటూ చెబుతున్నారు. మరిన్ని వివరాలు మనోజ్ సోషల్‌మీడియా ఖాతా ద్వారా తెలుసుకోగలరు.





# లేడీ మాఫియా డాన్‌గా

బాలీవుడ్‌లో 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది మహానటి కీర్తి సురేశ్. ఇందులో ఈమె ఓ మాఫియా డాన్‌గా కనిపిస్తుందట. రీసెంట్‌గా ఈ విషయంపై బాలీవుడ్ మీడియా కీర్తి సురేష్‌ని ప్రశ్నించింది. కీర్తి మాట్లాడుతూ 'ఇదొక ఛాలెంజింగ్ రోల్. నటిగా నాకు మాత్రమే ఇలాంటి పాత్రలు దక్కడం అదృష్టం. ఇందులో నా గెటప్, శారీరక భాష పెక్యులర్‌గా ఉంటాయ్. దర్శకుడు ధర్మరాజ్ శెట్టి అద్భుతమైన కాన్సెప్ట్‌తో 'అక్క'ను తీర్చిదిద్దుతున్నారు. కథానుగుణంగా రాధికా ఆప్టే ఈ సిరీస్‌కి కథానాయిక. మరి 'అక్క' ఎవరు? అనే విషయం మాత్రం సస్పెన్స్.' అంటూ అందంగా నవ్వేసింది కీర్తి సురేశ్. ప్రతిష్టాత్మక యష్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ సిరీస్ రూపొందుతున్నది.

# ఎల్లమ్మ జాతరకు రంగం సిద్ధం

షూటింగ్ ఇంకా మొదలుకాలేదు. నటీనటులెవరో పూర్తిగా ఖరారు కాలేదు. హీరో నితిన్ అంటున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ ఖారారైందంటున్నారు. అధికారికంగా మాత్రం ఇప్పటివరకూ ఏ ప్రకటనా రాలేదు. కానీ.. 'ఎల్లమ్మ' సినిమాపై అంచనాలు మాత్రం ఆకాశంలో ఉన్నాయి. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో మొదలు కానుంది. నిర్మాత దిల్‌రాజు 'బలగం' సినిమాకోసం వేణుకు లిమిటెడ్ బడ్జెట్ మాత్రమే ప్రొవైడ్ చేశారు. కానీ 'ఎల్లమ్మ'కు మాత్రం అన్ లిమిటెడ్ బడ్జెట్ అంటున్నారట. ఆ కథను దిల్ రాజు అంత నమ్మారన్నమాట. రంగస్థల కళాకారుల నేపథ్యంలో ఓ గ్రామదేవత చుట్టూ ఈ కథ నడుస్తుందని సమాచారం. దర్శకుడు బలగం వేణు.. ఈ సినిమా విషయంలో పగడ్బందీగా వ్యవహరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. తన కథ, కథనాలు ఏ మాత్రం బయటకు పొక్కకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట బలగం వేణు. షూటింగ్ మొదలయ్యాక లొకేషన్‌లో సెల్ ఫోన్లు కూడా ఉండటానికి వీల్లేదని తన టీమ్‌కు హుకుం జారీ చేశారట. స్క్రిప్ట్ విషయంలో వేణు చాలా సంతృప్తితో ఉన్నారని, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టబోతున్నారని సమాచారం. ఇదిలావుంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో హీరో నితిన్ 'ఎల్లమ్మ' గురించి మాట్లాడారు ' ఎంత ఎఫర్ట్ పెడితే అంత పేరు తెచ్చిపెట్టే కథ 'ఎల్లమ్మ'. ఇందులో హీరోగానో, స్టార్‌గానో కాక ఒక నటుడిగా పనిచేస్తున్నా.' అని చెప్పారు. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్న విషయం తెలిసిందే. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సివుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com